ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 3 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 17 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కి గ్రీన్ సిగ్నల్ !



# మోదీ దిగి రావాలి



-42% బీసీ రిజర్వేషన్లకు అనుమతించాలి.. లేదంటే ప్రధాని గద్దె దిగాలి
-ఉద్యమం దేశమంతా కార్చిచ్చులా వ్యాపిస్తుంది
-బీసీల ఆగ్రహ జ్వాలలకు బీజేపీ మసి అవుతుంది
-దేశాన్ని జాగృతపరుస్తాం.. అన్ని పార్టీల్ని ఏకం చేస్తాం
-దిగిరాకపోతే.. గ్రామాల్లో మీ గద్దెలు కూలుతాయ్
-అధికారం ఉందని ఆధిపత్యం చెలాయిస్తే ఊరుకోం
-బీసీ ముసుగులో ఎక్కువకాలం ప్రభుత్వాన్ని ఏలలేరు
-రిజర్వేషన్లకు అనుమతిస్తే సభ పెట్టి సన్మానం చేస్తాం
-బండి సంజయ్ ప్రాణాలొద్దు.. రిజర్వేషన్లు ఇస్తే చాలు
-ఢిల్లీ బీసీ పోరుగర్జన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే బీసీల ఆగ్రహ జ్వాలలకు బీజేపీ మసి అవుతుందని హెచ్చరించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు అనుమతి ఇవ్వకపోతే.. ఇది దేశమంతా కార్చిచ్చులా వ్యాపిస్తుందని, నిప్పురవ్వయి రగులుతుందని అన్నారు. "దేశం నలుమూలలా జాగృతం చేస్తాం. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను, సంఘాలను ఏకం చేస్తాం. మీరు ఢిల్లీ గద్దె మీద ఎలా ఉంటారో చూస్తాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వనందుకు తండ్రీ కొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టినం. మీరు బీసీల రిజర్వేషన్లు ఇవ్వకపోతే చూస్తూ ఊరుకోం. మీరు మా డిమాండ్‌కు దిగి అయినా రావాలి. లేదంటే గద్దె దిగి అయినా పోవాలి. బీసీ ముసుగులో మీరు ఎక్కువకాలం ప్రభుత్వాన్ని ఏలలేరు" అని రేవంత్‌రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేస్తారో లేదో తమకు అవసరం లేదని, కానీ.. తెలంగాణలో అనుమతి ఇవ్వకపోతే మాత్రం ఎర్రకోటపై జెండా ఎగరేసి సాధించుకుంటామని ప్రకటించారు. విద్య, ఉద్యోగాలతోపాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్

## మూసీ బఫర్ జోన్‌లో నిర్మాణాలపై

# నిషేధం

-మూసీ బఫర్ జోన్‌లో నిర్మాణాలపై నిషేధం
-50-100 మీటర్లలోపు కొత్త నిర్మాణాలకు
-మాస్టర్ ప్లాన్ ఖరారయ్యే వరకు అనుమతి లేదు
-రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించాలన్నా అధికారుల కమిటీ ఆమోదం ఉండాలి.. ప్రభుత్వం ఆదేశాలు


**హైదరాబాద్, ఏప్రిల్ 2(అక్షరం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మూసీ, ఈసా నదుల వెంట అక్రమ నిర్మాణాలను కట్టడి చేసేందుకు ఉపక్రమించింది. రెండు నదుల వెంబడి బఫర్ జోన్ 50 మీటర్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశాలు జారీ చేసింది. నది నుంచి 50 నుంచి 100 మీటర్ల పరిధిలో నిర్మాణాలపైనా ఆంక్షలు విధించింది. మూసీ, ఈసా నదుల సమగ్ర మాస్టర్ ప్లాన్ ఖరారయ్యే వరకు లేదా డీటీసీపీ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, ఎంఆర్‌డీసీఎల్ అధికారులతో కూడిన కమిటీ ఆమోదిస్తే తప్ప 50 నుంచి 100 మీటర్ల పరిధిలో కొత్త నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేసింది. బఫర్ జోన్ సహా 100 మీటర్లలోపు ప్రజల సదుపాయం కోసం రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించాలన్నా కూడా ఈ కమిటీ అనుమతి తప్పనిసరి అని పేర్కొంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మూసీ పరీవాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించిన రాష్ట్ర ప్రభుత్వం.. అందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే నదీ తీరంలో, బఫర్ జోన్‌లో కూడా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది.



# శాంతి చర్చలకు వస్తాం..

## కేంద్రానికి మావోయిస్టుల లేఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్):** మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ,





# కీలక ఆదేశం..

**హైదరాబాద్, ఏప్రిల్ 2(అక్షరం న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. సదరు భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌కు మరో అవకాశం



**హైదరాబాద్, ఏప్రిల్ 2(అక్షరం న్యూస్):** ఇరవై ఐదు శాతం రాయితీ ప్రకటించినా ప్రభుత్వం ఆశించిన మేరకు తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ముందుకు రాకపోవడంతో ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం గడువు పెంచింది. బుధవారం నాటికి జిల్లాలో 4,892 మంది తమ ప్లాట్లకు ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించారు. తద్వారా ప్రభుత్వానికి 17 కోట్ల 45 లక్షల 25 వేల రూపాయల ఆదాయం సమకూరింది. ఇతర జిల్లాలతో

# వక్ఫ్ బిల్లుపై వాడివేడిగా చర్చ..

## హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు!



# మంచినీళ్లు అడిగితే మూత్రం పోశాడు!



# మోదీ దిగి రావాలి

వద్ద నిర్వహించిన 'బీసీ పోరుగర్జన' సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. తమ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా కులగణన చేపట్టి కులాల లెక్కలు తేలుస్తామంటూ ప్రజలకు మాట ఇచ్చారని, దానిని తాము తెలంగాణలో అమలు చేశామని చెప్పారు. రాహుల్‌గాంధీ మాట ఇస్తే.. దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపైనా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే తాను ఏ సామాజికవర్గమైనా, తనపై ఏ ఒత్తిడి ఉన్నా.. రాహుల్‌గాంధీ మాటను నిలబెట్టడానికే ప్రాధాన్యమిచ్చానని తెలిపారు. తెలంగాణలో అధికారం చేపట్టి వంద రోజులు గడవక ముందే బలహీనవర్గాల లెక్కలు తేల్చేందుకు శాసనసభలో తీర్మానం చేశామని, కులగణన పూర్తిచేసి ఆ వివరాలను 2024 ఫిబ్రవరి 4న శాసనసభలో పెట్టామని పేర్కొన్నారు. అందుకే ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డేగా ప్రకటించామన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలన్నా, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కొనసాగాలన్నా.. కులాల లెక్కలు తేలాలని న్యాయస్థానాలు చెప్పాయని గుర్తు చేశారు. అందుకే జగగణనలో కులగణన జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. దేశంలో ఏయే కులాల జనాభా ఎంత ఉందో లెక్క తేలాలని, దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని తెలిపారు. ఇది కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయమని, కాంగ్రెస్ ఒక్కసారి హామీ ఇస్తే అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. తెలంగాణలో చేసి చూపించామన్నారు.

దేశానికి దిక్సూచిగా నిలిచాం...

గుజరాత్ సహా బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో బీసీల జనాభా 56.36 శాతంగా తేల్చామని, దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లోనే కాకుండా.. విద్య, ఉద్యోగావకాశాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు. బీసీల నుంచి ఐఏఎస్, ఏపీఎస్ సహా అన్ని క్యాటగిరీల ఉద్యోగులు వచ్చి ప్రభుత్వ పాలనలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ ఆశిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో బీసీలను ముందువరుసలో నిలిపేందుకే రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. బీసీలది ధర్మమైన కోరిక అని, దానిని నెరవేర్చడానికి ప్రభుత్వాలు ముందుకు రావాల్సిన బాధ్యత ఉందని సీఎం అన్నారు. కానీ, బీజేపీ అందుకు సిద్ధంగా లేదని, ఆ పార్టీ విధానపరమైన ఆలోచనే బలహీన వర్గాలకు వ్యతిరేకమని ఆరోపించారు. దేశంలో బలహీన వర్గాల లెక్క తేలాలని భావించి మొరార్జీ దేశాయ్ ఏర్పాటు చేసిన మండల్ కమిషన్‌పై బీజేపీ కుట్ర చేసి.. కమండల్ యాత్ర మొదలు పెట్టిందని రేవంత్ ఆరోపించారు. ఇప్పుడు ప్రధానిగా ఉన్న నరేంద్రమోదీ.. ఆ కమండల్ ప్రతినిధేనన్నారు. బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి బీజేపీ వ్యతిరేకమన్నారు. అందుకే.. బలహీన వర్గాల లెక్క తేల్చాల్సి వస్తుందనే 2021లో చేయాల్సిన జనాభా లెక్కలను చేయలేదన్నారు. రాహుల్‌గాంధీ కులగణన చేయాలనడంతో 2025 వచ్చినా జనగణన చేయకుండా వాయిదా వేస్తున్నారని మండిపడ్డారు. ఇది బీసీల సమస్య మాత్రమే కాదని, యావత్ బహుజనుల సమస్య అని తెలిపారు. అందుకే.. బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.

ఆధిపత్యం చెలాయిస్తే ఊరుకోం...

దేశ ప్రధానిగా మోదీ బలహీన వర్గాల ప్రజల గుండెచప్పుడు వినాలని, అంతేతప్ప.. చట్టం, అధికారం చేతిలో ఉందని ఆధిపత్యం చెలాయిస్తే ఊరుకునేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము ఇతర రాష్ట్రాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం లేదని, తెలంగాణలో అమలు చేసేందుకు అనుమతి కోరుతున్నామని చెప్పారు. ఈ విషయంపై తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌ను తమ వాళ్లు కలిసినా.. వారు స్పందించలేదని, అందుకే ఢిల్లీకి వచ్చామని అన్నారు. బీసీలకు 42 రిజర్వేషన్లకు అనుమతిస్తే ప్రధాని మోదీని తానే తెలంగాణకు పిలిచి పార్టీలకతీతంగా 10 లక్షల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేసి సన్మానం చేస్తానన్నారు. లేదంటే ఢిల్లీ నుంచి గల్లీల్లోకి వచ్చినప్పుడు తమ చేతికి దొరుకుతారని చెప్పారు. ప్రధాని గద్దె దిగిరాకుంటే, గ్రామాల్లో గద్దెలు కూలుతాయని హెచ్చరించారు. చట్టసభల్లో మెజారిటీ లేకపోయినా.. ఎన్నో చట్టాలు చేశారని, బీసీ రిజర్వేషన్లపై మాత్రం ఎందుకిలా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాణాలివ్వాల్సిన పనిలేదని, బీసీ రిజర్వేషన్లకు అనుమతిస్తే చాలునని రేవంత్ అన్నారు. తాము ఇక ఢిల్లీకి వచ్చేది లేదని, ప్రధాని మోదీయే గల్లీలకు రావాల్సి వస్తుందని చెప్పారు. "బీసీల ఆవేదనను మోదీ వినకుంటే మన బలమేంటో చూపించాలి. ధర్మమైన కోరిక కోసం 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం ప్రకటించండి. మీకు నేను అండగా నిలుస్తాను. మన బలమేంటో చూపిద్దాం. మోదీ దిగిరాకుంటే.. మనల్ని తక్కువ అంచనా వేస్తే... ఎర్రకోట మీద జెండా ఎగరేద్దాం. రిజర్వేషన్లు సాధించుకుందాం" అని రేవంత్ అన్నారు.

బీసీలకు బీజేపీ, బీఆర్ఎస్ సమాధానం చెప్పాలి

తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు శాసనసభలో మద్దతు తెలిపిన బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో ధర్నాకు ఎందుకు రాలేదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఇందుకు ఆ రెండు పార్టీలు బీసీలకు సమాధానం చెప్పాలన్నారు. ఈడబ్ల్యూఎసతో 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దనే నిబంధనకు కేంద్రమే మార్గం తెరిచిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పనతో ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే సహకరించడం లేదని ఆరోపించారు. కాగా, బీసీ రిజర్వేషన్లను తప్పుదారి పట్టించి, బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. బీసీలందరూ ఒకటేనని, మళ్లీ అందులో కులాల లొల్లి వద్దని సూచించారు. కలిసికట్టుగా ముందుకెళ్లాలని కోరారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కులగణన, 42 శాతం రిజర్వేషన్లు సీఎం రేవంత్ రెడ్డి మొండిధైర్యం వల్లే సాధ్యమయ్యాయన్నారు. కాగా, తెలంగాణ ప్రజలకు కొట్లాట కొత్త కాదని, పోరాటాలు చేసైనా మన హక్కులు సాధించుకుందామని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసి.. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రధాని మోదీ పేరుకే ఓబీసీ అంటున్నారని, కానీ.. బీసీలకు ఆయన చేసిందేమీలేదని మరో విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. ఎమ్మెల్సీ విజయశాంతి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించినట్లుగానే బీసీ రిజర్వేషన్లనూ పట్టుపట్టి సాధించాలని పిలుపునిచ్చారు. ఎంపీ సురేష్ షెట్కార్, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్ యాదవ్, వి.హనుమంతరావు, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ తదితరులు మాట్లాడారు.

# వక్ఫ్ బిల్లుపై వాడివేడిగా చర్చ..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్):**
వక్ఫ అంటే అరబిక్ భాషలో అల్లా దీవెనల కోసం ఆస్తులను దానం చేయడమన్నారు అమిత్‌షా. ఇప్పుడు వక్ఫ అంటే అర్థమే మారిపోయిందన్నారు. వక్ఫ బిల్లుపై విపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వివాదాస్పద వక్ఫ చట్ట సవరణ బిల్లుకు అడ్డంకులు తొలగిపోయాయి. టీడీపీ, జేడీయూ బిల్లులను వ్యతిరేకిస్తాయన్న విపక్షం ఆశలు గల్లంతయ్యాయి. అటు టీడీపీ ,ఇటు జేడీయూ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడానికి 272 ఎంపీల మద్దతు అవసరం కాగా ఎన్డీఏ కూటమికి 298 మంది ఎంపీల మద్దతు ఉంది. రాజ్యసభలో మ్యాజిక్ ఫిగర్ 119 కాగా ఎన్డీఏ కూటమికి 126 మంది ఎంపీల మద్దతు ఉంది.

వక్ఫ బోర్డులో కలెక్టర్‌కు చోటు కల్పించడాన్ని పూర్తిగా సమర్థించారు అమిత్‌షా.. అది ప్రభుత్వ భూమో, కాదో కలెక్టర్‌రే తేలుస్తారని అన్నారు. 2013 లోనే వక్ఫ చట్టాన్ని సవరించారని స్పష్టం చేశారు. వక్ఫ భూముల పేరుతో గతంలో ప్రభుత్వ , ప్రైవేట్ ఆస్తులను లాక్కున్నారని ఆరోపించారు.

వక్ఫ చట్ట సవరణ బిల్లుకు టీడీపీ మద్దతు ప్రకటించింది. మైనారిటీ సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు ఎంపీ కృష్ణప్రసాద్. చట్టంలో తాము మూడు సవరణలు ప్రతిపాదించామని, వాటికి %జీూజ% ఒప్పుకుందని తెలిపారు. వక్ఫ దగ్గర 36.18 లక్షల ఎకరాల భూమి ఉందని, ఆ వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వక్ఫ బోర్డు ఏర్పాటులో రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలని కేంద్రానికి టీడీపీ సూచించింది.

లోక్‌సభలో వక్ఫ చట్ట సవరణ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది. ఈ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమన్నారు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి. బిల్లుకు మద్దతు తెలిపి టీడీపీ ఏపీలో ముస్లింలకు అన్యాయం చేసిందన్నారు. వక్ఫ చట్ట సవరణ బిల్లను వ్యతిరేకిస్తునట్టు ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్ ప్రకటించారు. కొత్త అధ్యక్షుడి ఎన్నికపై తర్జన భర్జన పడుతున్న బీజేపీ ఈ బిల్లుతో ముస్లింలకు ఎలా న్యాయం చేస్తుందని ప్రశ్నించారు. అయితే అఖిలేశ్ ఆయన కుటుంబ సభ్యులే అధ్యక్షుడిగా ఎన్నుకుంటారని, బీజేపీలో అలాంటి పరిస్థితి ఉండదని కౌంటరిచ్చారు అమిత్‌షా.

# ఎల్‌ఆర్‌ఎస్‌కు మరో అవకాశం

పోలిస్తే పెద్దపల్లి జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ శాతం పెరిగింది. అన?ధికారిక లే అవుట్లలో కొనుగోలు చేసిన ప్లాట్లను మార్చి నెలాఖరు వరకు క్రమబద్ధీకరించుకుంటే ఫీజులో 25 శాతం రాయితీ ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆశించిన మేరకు దరఖా స్తుదారుల నుంచి స్పందన రాకపోవడంతో ప్రభుత్వం రాయితీ గడువును ఈ నెలాఖరు వరకు గడువు పెంచడంతో మరికొంత మంది ముందుకు వచ్చే అవకాశా లున్నాయి. సాంకేతిక సమస్యల వల్ల కొంత మంది ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించలేక పోయా రు. స్పందన అంతంత మాత్రంగానే ఉంది. అధికార యంత్రాంగం చేస్తున్న విస్తృత ప్రచారం వల్ల ఇప్పుడిప్పుడే దరఖాస్తుదారుల్లో అవగాహన కలుగుతున్నది. రాయితీ గడువు తేదీని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తేనే ఖజానా నిండే అవకాశాలు న్నాయి. జిల్లా వ్యాప్తంగా వచ్చిన 25,514 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 4,892 మంది తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు రుసుం చెల్లించారు. 17 కోట్ల 45 లక్షల 25 వేల రూపాయల రుసుం చెల్లించారు. జిల్లాలో వచ్చిన దరఖాస్తుల్లో పంచాయతీల్లో 5,731 దరఖాస్తులు రాగా, 4,893 దరఖాస్తులకు అధికారులు ఆమో దం తెలపగా, 1,068 మంది 38 లక్షల 25 వేల రూపాయల ఫీజు చెల్లించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో 7,083 దరఖాస్తులకు, 4,187 దరఖాస్తులను ఆమోదించగా, 3,239 మంది 6 కోట్ల 9 లక్షల రూపాయల రుసుం చెల్లించారు. మంథని మున్సిపాలిటీలో 895 దరఖాస్తులను 732 దరఖాస్తులకు ఆమోదం తెలిపారు. 214 మంది 65 లక్షల రూపాయల రుసుం చెల్లించారు. పెద్దపల్లి మున్సి పాలిటీలో 10,278 దరఖాస్తులకు, 7,745 ఆమోదం తెలిపారు. 2466 మంది 9 కోట్ల 48 లక్షల రూపాయల రుసుం చెల్లించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 1,537 దరఖాస్తులకు 1,156 ఆమోదం తెలిపారు. 196 మంది 85 లక్షల రూపాయల రుసుం చెల్లించారు.

ఫ విస్తృత ప్రచారం

రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నింపడం కోసం ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ రుసుంలో 25 శాతం రాయితీ ప్రకటించి విస్తృత ప్రచారం చేయడంతో జిల్లాలో ఆమోదించిన దరఖాస్తుల్లో 26 శాతం మంది దరఖాస్తుదారులు ఎల్‌ఆర్‌ఎస్ రుసుం చెల్లించారు. 2020, ఆగస్టు 26లోపు సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసిన లే అవుట్ యజమా నులు, ప్లాటు ఓనర్లకు ఎల్‌ఆర్‌ఎస్‌కు అవకాశం కల్పించినట్లు ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని చూసినా ఎవరు కూడా రుసుం చెల్లించేందుకు ముందుకు రాలేదు. దీంతో ప్రభుత్వం 25 శాతం రాయితీ కల్పించి విస్తృత ప్రచారం చేపట్టింది. ప్రస్తుతం మరో నెల రోజుల పాటు గడువు పెంచడంతో జిల్లా అదికార యంత్రాంగం ఎల్‌ఆర్‌ఎస్ రాయితీ గడువు పెంపు, దాని ప్రయోజనాల గురించి మరింత అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని నిర్ణయించింది.

## అదిలాబాద్ ఎయిర్ పోర్ట్‌కి గ్రీన్ సిగ్నల్ !

**హైదరాబాద్, ఏప్రిల్ 2(అక్షరం న్యూస్):**

ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, తెలంగాణ ప్రజలందరికీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత పౌర విమానాశ్రయానికి భారత వైమానిక దళం ఆమోదం తెలిపిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.
ఇంతకముందు మామునూరు విమానాశ్రయానికి అనుమతులు పొందిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు ఆదిలాబాద్ విమానాశ్రయానికి భారత వైమానిక దళం నుంచి అనుమతులు పొందడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.
ఆరు నెలల స్వల్ప వ్యవధిలో రెండు విమానాశ్రయాలకు అనుమతులు పొందడం తెలంగాణ ప్రభుత్వ అవిశ్రాంత కృషి ఫలితమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

అదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు (లేఖ సంఖ్య: 5608/ఎయిర్ పోర్ట్స్/2024, తేదీ: 18.12.2024) భారత వాయుసేన (%×ూఖీ%) వాయుసేన అధికారులు.. సముఖతవ్యక్తం చేసింది.

దాంతో పాటు.. అక్కడ భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు వాయుసేన అధికారులు లేఖలో పేర్కొన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

అంతేకాదు, తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతులు మంజూరీ చేస్తున్నట్లు వాయుసేన అధికారులు లేఖ ద్వారా తెలిపినట్టు ఆయన వివరించారు.

ఈ విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించినట్టు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం చేయడం, పౌర టర్మినల్ ఏర్పాటు, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ (విమానాలు నిల్చోవడానికి, మలుపులు తిరగడానికి, ఇతర విమానయాన కార్యకలాపాలకు ఉపయోగించే నిర్దిష్ట ప్రాంతం) వంటి ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పనులు చేయాల్సి ఉందని ఆయన తెలిపారు.

ఇందుకు అవసరమైన భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ూూ×%)కు సమకూర్చుకోవాలని వాయుసేన అధికారులు లేఖలో సూచించినట్టు మంత్రి తెలియజేశారు.

ఎయిర్ పోర్ట్ కు అవసరమైన అన్ని అనుమతులు పొందేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిటెయిల్డ్ ప్రపోజల్స్ ను భారత వాయుసేనకు సమర్పించాలని కోరినందున అందుకు సంబంధించిన తదుపరి కార్యాచరణను అధికారులతో సమీక్షిస్తున్నామని అతిత్వరలోనే అన్ని వివరాలతో కూడిన నివేదికను రూపొందించి కేంద్రానికి, సంబంధిత విభాగాలకు సమర్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

తెలంగాణలో మొన్న మామునూర్, నేడు ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులకు అనుమతుల మంజూరీలో సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకి, రాష్ట్రంలో ఏయిర్ పోర్ట్ ల ఏర్పాటుకు అండగా నిలబడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

### మూసీ బఫర్ జోన్‌లో నిర్మాణాలపై

# నిషేధం

దీంతో ప్రభుత్వ ఆదేశాలతో వివిధ విభాగాలకు చెందిన సీనియర్ అధికారుల కమిటీ పరిశీలించి.. మూసీ, ఈసా నదుల వెంబడి నిర్మాణాలపై నియంత్రణ అవసరమని సూచించింది. దీంతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. తగిన చర్యలు తీసుకోవాలని మూసీ రివర్ ఫ్రంట్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీని ఆదేశించారు. కాగా, 55 కి.మీ మేర మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటకాన్ని ప్రొత్సహించేలా మూసీ తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. సుమారు రూ.4 వేల కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులతో గాంధీ సరోవర్ పేరుతో బాపూఘాట్ అభివృద్ధి పనులు చేపట్టనుంది. మూసీ నది మీద 17 కొత్త వంతెనల నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. నదీ తీరం వెంట మెట్రో రైల్ మార్గాన్ని కూడా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# మంచినీళ్లు అడిగితే మూత్రం పోశాడు!

**కల్వకుర్తి, ఏప్రిల్ 2(అక్షరం న్యూస్)**
: నాగర్‌కర్నూలు జిల్లా ఊర్కొండపేటలో ఓ వివాహిత(27)పై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఏడుగురు నిందితులు.. తర్వాత కూడా అతి దారుణంగా వ్యవహరించారు. బాధితురాలు తాగునీరు అడగ్గా నిందితుల్లో ఒకడైన కార్తీక్ ఆమెపై మూత్రవిసర్జన చేశాడు. ఈ విషయం నిందితుల విచారణలో తేలిందని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. ఏడుగురు నిందితులు ఊర్కొండపేటకు చెందిన మారుపాకుల ఆంజనేయులు, ఎండీ సాధిక్ బాబా, వాగుల్‌దాస్ మణికంఠ, కార్తీక్, మట్ట మహేష్ గౌడ్, హరీశ్ గౌడ్, ఊర్కొండకు చెందిన మట్ట ఆంజనేయులు గౌడ్‌ను అరెస్టు చేసి బుధవారం కొల్లాపూర్ కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్ విధించారని చెప్పారు. ఎస్పీ రఘునాథ్ కేసు వివరాలను మీడియాకు తెలిపారు.బాధితురాలు గత నెల 29న కుటుంబ సభ్యులతో కలిసి ఆంజనేయస్వామి గుడికి వచ్చింది. దర్శనం అనంతరం గుడి ఆవరణలోనే నిద్రించారు. మూత్ర విసర్జనకు తన బంధువుతో కలిసి ఖాళీ ప్రదేశంలోని చింతచెట్టు వద్దకు వెళ్లింది. దీన్ని నిందితులు గమనించారు. మొదట నలుగురు, తర్వాత ముగ్గురు వారి వద్దకు వచ్చారు. రాత్రి 11 నుంచి 12 గంటల మధ్యలో గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. రేప్ విషయాన్ని బయటకు చెబితే చంపేస్తామని నిందితులు బాధితురాలిని బెదిరించారు. నిందితులు 20 నుంచి 28 ఏళ్ల మధ్య వయస్కులని, ఇద్దరికి పెళ్లిళ్లు కాగా.. ఐదుగురు అవివాహితులని ఎస్పీ తెలిపారు.

# కీలకఆదేశం

వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు..ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. సదరు భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషనర్లు.. తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది.
న్యాయవాది రవిచందర్..ఆ క్రమంలో న్యాయవాది రవి చందర్ తన వాదనలు వినిపించారు. గత ఏడాది అంటే 2024, జూన్‌లో ప్రభుత్వం 54 జీవో తీసుకొచ్చిందని తెలిపారు. ఈ జీవోలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి ఇచ్చినట్లు వెల్లడించారన్నారు. ఒక వేళ ఆది ప్రభుత్వ భూమి అయినా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడే ప్రభుత్వాలు పని చేయాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టి వేయాలంటే ముందుగా ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు.అయితే గత కొన్ని రోజులుగా ఈ భూముల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. భారీ వాహనాలు, పెద్ద పరికరాలను వినియోగించి చెట్లను కొట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ హైకోర్టు దృష్టికి న్యాయవాది రవిచందర్ తీసుకు వెళ్లారు.
అలాగే ఈ చర్యలను అడ్డుకొని.. నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేస్తున్నారని కోర్టుకు తెలిపారు. పోలీసులను వినియోగించి.. ప్రభుత్వం ఈ భూమిలో పనులు చేయిస్తుందని చెప్పారు. ఆ క్రమంలో నిబంధనలు ఉల్లంగిస్తూ పనులు నిర్వహిస్తున్నారని హైకోర్టుకి ఆయన వివరించారు.

వట ఫౌండేషన్..
ఇక వట ఫౌండేషన్ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి.. హైకోర్టుకు తన వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. 2003లో 400 ఎకరాలను అప్పటి ప్రభుత్వం ఐఎంజీ అకడమిక్ భారత్‌కు విక్రయించారని వివరించారు. అంటే.. 5-8-2003లో నాడు ఎకరా భూమిని రూ. 50 వేలకు విక్రయించారని తెలిపారు. ఆ సమయంలో ఒక ఎకరం భూమి రూ. 26 లక్షలు విలువ ఉంటే.. కేవలం రూ. 50 వేలకు విక్రయించారని హైకోర్టు దృష్టికి ఆయన తీసుకు వెళ్లారు.ఇక 2006లో ప్రభుత్వం మారగానే ఈ భూముల విక్రయం.. నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని.. ఈ నేపథ్యంలో వాటిని వెనక్కి తీసుకుందని తెలిపారు. నాటి నుంచి ఐఎంజీ భారత్ కోర్టులో ఈ భూమి కోసం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐఎంజీ కేసులో ఇప్పటి వరకు ఈ భూమి ఫారెస్ట్ ఏరియా అని ఒక్క వాదన కూడా జరగలేదని .. ఈ విషయాన్ని గమనించాలని హైకోర్టును ఆయన కోరారు. అలాగే ఈ భూమి ఎక్కడా ఫారెస్ట్ ఏరియాగా ప్రభుత్వం నోటిఫై చేయలేదన్నారు.ఇక గూగుల్ మ్యాప్‌లో మాన్సన్ ఏరియా బట్టీ ఫారెస్ట్ ఏరియాగా కనిపిస్తుందని కోర్టుకు తెలిపారు. ఇది కేవలం ఇండస్ట్రీ భూమి మాత్రమేనని.. ఇది ఫారెస్ట్ ఏరియా మాత్రం కానే కాదని ఆయన వివరించారు. ఇక్కడ హెలిప్యాడ్‌లు సైతం నిర్మించారని గుర్తు చేశారు. డిఫెన్స్ మినిస్టర్ వచ్చినా ఇక్కడే హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని కోర్టుకు ఆయన విన్నవించారు.ఈ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు ఈ కేసును విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం వరకు ఆ భూమిలో ఎటువంటి చెట్లు నరకవద్దని ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# శాంతి చర్చలకు వస్తాం..

జార?ండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని సదరు లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## వధువు శృతి, సుస్మిత ను ఆశీర్వదించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ /ఏప్రిల్ తల్లాడ 2 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామానికి చెందిన ఈసనవేల్లి కృష్ణ, కవిత దంపతుల కుమార్తె లు వధువు శృతి, వధువు సుస్మిత కూతుర్లు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువులను అక్షింతలేసి సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ తల్లాడ మండలం.నూతన్ కల్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు...



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**నల్గొండ /అడవిదేవులపల్లి /ఏప్రిల్ 2/ అక్షరం టౌన్ న్యూస్ :**
పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ అన్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో కొలువైయున్న శ్రీ మహిషాసుర మర్దిని కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ ప్రారంభించి,లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్గొండ డిసిసి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ ని సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు రేషన్ షాపులలో ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుగుణంగా లేకపోవడంతో బియ్యం తప్పు దారి పడుతున్నాయని,కొందరు దళారులు ఇదే అదునుగా చేసుకుని,దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నారు.ప్రభుత్వ ధనం వృథా అవ్వడమే కాక నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందనే ఉద్దేశంతో పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించింది అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందని అన్నారు.ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యుడు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని,ఈ వర్గం ఆ వర్గం అంటూ విభేదాలు పెట్టుకోవద్దని తారతమ్యాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతకు కృషి చేయాలని అన్నారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు.గతంలో దొడ్డు బియ్యం ప్రజలు తినకపోవడంతో దళారులు అది అదునుగా చేసుకొని,దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నారు. తన మన భేదం లేకుండా అందరూ ఈ బియ్యాన్ని తీసుకుని మమ్మల్ని అందరినీ ఆశీర్వదించాలని కోరారు. అడవిదేవులపల్లి మండలాన్ని అభివృద్ధి చేస్తానని,దున్నపోతుల గండిని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నేను ఇద్దరం కలిసి త్వరలోనే పూర్తి చేసి,రైతులకు నీళ్లు అందిస్తామని అన్నారు.అంతేకాకుండా అడవిదేవులపల్లి గ్రామం సత్రశాల కృష్ణా నదిపై వంతెన ఏర్పాటుచేసి మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్,మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలు నాయక్,కాంగ్రెస్ పార్టీ దామరచర్ల మండల అధ్యక్షుడు గాజుల శ్రీను,వీర్లపాలెం మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి,
మండల నాయకులు బండి నాగేశ్వరరావు,బండి నరసింహారావు,ఎన్ఎస్ఐయు మండల అధ్యక్షుడు గొడుగు హనుమయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు గోపగాని హనుమంతు,రామ్మూర్తి యాదవ్, అన్నెబోయిన మల్లికార్జున్,కుర్ర అశోక్ నాయక్,గడ్డం సైదయ్య, కలకొండ హరీష్,అధికారులు
డీలర్స్,కాంగ్రెస్ నాయకులు బి ఎల్ అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరేని గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన..జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 ( అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తిరుమలయపాలెం మండల పరిధిలోని కొక్కిరేని గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బత్తుల రవి సిరిగద్దె ఉపేందర్ గుగ్గిళ్ళ అంబేద్కర్ షేక్ సైబుద్దీన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా తల్లాడ బస్టాండ్ గదులు, క్యాంటీన్,సెలూన్, ఖాళీగానే ఉంటున్నాయి..

**ఆర్టీసీ తీవ్రంగా నష్టపోతుంది, తల్లాడ బస్టాండ్**
**ధరలు స్థాయిని బట్టి నిర్ణయించి**
**టెండర్లు పిలిచి, గదులు క్యాంటీన్ కేటాయించాలి**
**వాహనదారులు,వ్యాపారస్తులు విజ్ఞప్తి..**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ తల్లాడ/ 2 (అక్షరంన్యూస్)**
ఖాళీగా తల్లాడ బస్టాండ్ గదులు, క్యాంటీన్, కరోనా కాలం నుండి ఇప్పటివరకు నాలుగు గదులు, క్యాంటీన్, సెలూన్, ఖాళీగానే ఉంటున్నాయి, దీంతో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోతుంది, తల్లాడ బస్టాండ్ సి క్లాస్, ధరలు స్థాయిని బట్టి నిర్ణయించి, టెండర్లు పిలిచి, గదులు క్యాంటీన్ కేటాయించాలని, వాహనదారులు, వ్యాపారస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు, ఉన్నతాధికారులు లీజుకు ఇవ్వమని, ఆదేశాలు ఇచ్చిన జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు, కరోనా అనంతరం గదులు ఇచ్చింది లేదు దృష్టి సారించకపోవడంతో ఆర్టీసీకి నష్టం జరుగుతుంది, నిబంధనలు సడలించి, గదులు అద్దెకిచ్చి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు, టెండర్లు తీసుకొని డిపాజిట్లు తీసుకుని, అప్రూవల్ కాలేదని, మూడు రోజుల్లో ఇవ్వాల్సిన డిపాజిట్లు మూడు నెలల తర్వాత తిరిగి ఇచ్చారని వ్యాపారుల ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, టెండర్లు పిలిచి గదులు ఖాళీగా లేకుండా చేయాలని, ఆర్టీసీకి వచ్చే ఆదాయాన్ని అడ్డుకోవద్దని ప్రజలు ఆర్టీసీ అధికారులకు విన్నవిస్తున్నారు,అదేవిధంగా వ్యాపారస్తులు మాట్లాడుతూ..
ఈసీ క్లాస్ బస్టాండ్ లో షాపులు కొరకు ఎవరు రాకపోతే కనీసం రెండు సంవత్సరాలు కాల పరిమితి నైనా అగ్రిమెంట్ చేయమని అధికారులు సర్క్యులర్ ఇచ్చిన గాని మధుర డిపో ఈ బస్టాండ్ లో ఈ సర్క్యులను ఇంప్లిమెంటేషన్ చేయలేదని వారు ఆరోపించారు.ప్రయాణికుల సౌకర్యం కోసం క్యాంటీన్ షాపులు ఏర్పాటు చేయాలని, ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంగెపు.లక్ష్మీ సాహితి ని అభినందించిన.. టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు.





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 వైరా/ (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీకి చెందిన సంగెపు లక్ష్మీ సాహితి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో మల్టీ జోన్ వన్ లో 129 వ ర్యాంకు సాధించడం పట్ల వారి నివాసంలో ఆమెకు శాలువాతో సత్కరించి స్వీటు తినిపించారు. గ్రూప్ వన్ ఫలితాల్లో వైరా పట్టణం పేరును చిరస్థాయిలో నిలిపారని, సామాన్య మద్దతు తరగతి కుటుంబం నుంచి ఎంతో కష్టపడి చదివి ఈ ఉన్నత స్థాయికి చేరుకోవడం బలహీన వర్గాలకు చెందిన సంగెపు లక్ష్మీ సాహితి అభినందనయం అని పేర్కొన్నారు. ఆమెను అభినందించిన వారిలో మాదినేని రామనారాయణ, కట్ల శ్రీకాంత్, కట్ల సంతోష్, కట్ల వేదిత సైన, కట్ల సంజీవ్ పార్థు తదితరులు ఉన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సైబర్ నేరాలపై అవగాహన సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణింధర్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)**
ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలపై మరింత అప్రమత్తంగా వుండాలని సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ అన్నారుబుధవారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిపిస్పీ మాట్లాడుతూ...నకిలీ యాప్ ల ద్వారా డబ్బు, డేటా దోచుకుంటారని అన్నారు. బెట్టింగ్ గేము ముందుగానే ప్రణాళికాబద్ధంగా అమలు చేసి యూజర్ల గెలుపును ప్రోత్సాహిస్తారు, డబ్బు గెలిచినప్పటికీ ఉపసంహరించుకోవడానికి అనుమతించని మోసపూరిత నియమాలను విధించి, డబ్బు విత్ డ్రా చేసుకోలేకుండా చేస్తారని పెర్కొన్నారు. వాట్సాప్ , ఇన్స్టాగ్రామ్, ఇమెయిల్ మరియు ఫేస్ బుక్ నకిలీ ఖాతాలు సృష్టించి,
వాటి ద్వారా టిక్కెట్లు ఆఫర్ లో తక్కువకే యిస్తున్నట్లు నమ్మిస్తారు.ముందుగా కొంత డబ్బు తీసుకుని, ఇంకా కొంతమొత్తం కడితేనే టికెట్స్ ఇస్తాము లేకుంటే లేదని, చివరికి బ్లాక్ మేల్ చేస్తారని అన్నారు. నేరస్తులు మీ బాస్, సిఈఓ
లేదా సహోద్యోగిలా నటించి, అత్యవసరంగా డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడిచేయడం లేదా సున్నితమైన కంపెనీ సమాచారం పొందేందుకు ప్రయత్నించడం.బ్యాంక్/ఆర్థిక సంస్థ మోసం - బ్యాంక్ ప్రతినిధిగా వ్యవహరించి, ఖాతా వివరాలు, ఓటిపీలు లేదా ఇతర ఆర్థిక సమాచారం దొంగిలించేందుకు ప్రయత్నిస్తారు. ప్రభుత్వ ఏజెన్సీ నకిలీకరణ %-% ఆదాయ పన్ను శాఖ, పోలీస్ లేదా ఇతర అధికార సంస్థల ప్రతినిధిగా నటించి, జరిమానాలు లేదా ఇతర ఆర్థిక లావాదేవీల పేరుతో మోసం చేస్తారు. ప్రసిద్ధ వ్యక్తులు లేదా సోషల్ మీడియా ప్రభావకులు ప్రమోట్ చేస్తున్నారని గుడ్డిగా నమ్మకుండా వారు చెప్పే ప్రకటనలను పరిశీలించి, బెట్టింగ్ ఆఫ్, మరియు ఆన్లైన్ బెట్టింగ్ విషయాలలోజాగ్రత్త వహించాలని సూచించారు. ఎల్లప్పుడు అధికారికమైన వెబ్సైట్లు లేదా అప్లికేషన్ల ద్వారా మాత్రమే టికెట్లు కొనుగోలు చేయండి. ఐపిఎల్ టికెట్ పేరుతో వచ్చే లింక్లను క్లిక్ చేయకండి, %ూూఖ% లను డౌన్లోడ్ చేయకండి. వ్యక్తి యొక్క అధికారిక నంబరు కాల్ చేయండి.1930, %చీజ౯ా% పోర్టల్ మరియు గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత. గురించి తెలియజేసారు, ఎవరైన సైబర్ క్రైమ్
భారీ పడితే 1930 కాల్ లేదా %ష్షష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% ద్వారా ఫిర్యాదు చేయండి అని తెలియజేసారు.

ఈ కార్యక్రమములో , సైబర్ క్రైమ్ ఎస్. ఐ. రంజిత్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఎం ప్రసాద్, ప్రభుత్వ వైద్య కళాశాల ఖమ్మం ప్రిన్స్ పాల్ డా: రాజేశ్వరావ్ డా :సరిత , కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ సన్నాహక సమావేశం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షర%శీ% న్యూస్) ఏప్రిల్ 02 :**
ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ రజతోత్సవ సభను విజయవంతంగా నిర్వహించేందుకు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ తెలిపారు. నేడు (గురువారం) బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, జనగామ జిల్లా కార్యాలయంలో ఉదయం 11గంటలకు జరుగు ఈసమావేశానికి స్టేషన్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు, మహిళలు, అన్ని గ్రామాల కమిటీలు, యువకులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు విధిగా పాల్గొనగలరని తెలిపారు

## గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన రాహుల్ ను సన్మానించిన..తల్లాడ మండల నాయకులు..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 2 (అక్షరంన్యూస్)**
తల్లాడకు చెందిన చింతా రాహుల్ చిన్ననాటి నుండి కష్టపడి చదివి గ్రూప్ 1ఉద్యోగం సాధించాడు. ఆ కొలువు సాధించిన యువకుడు రాహుల్ ను తల్లాడ మండల నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మల్టీ జోన్ లో 115వ ర్యాంకు, రాష్ట్రవ్యాప్తంగా 232వ ర్యాంకు రావడంతో ఆయనకు ఆర్డిఓ, డిఎస్పి ఉద్యోగం వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, దగ్గుల రాజశేఖర్ రెడ్డి, దారా శ్రీనివాసరావు, రిపోర్టర్ కిషోర్,రాహుల్ తండ్రి రాజు తదితరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు ప్రయోజనం

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 02:**
పేదలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యంను రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే పథకానికి ఉగాది పండుగ నుంచి శ్రీకారం చుట్టిందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి, జాఫరగూడెం, కుర్చపల్లి గ్రామాలలోని తెల్ల రేషన్ కార్డులబ్దిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, ప్రతిష్టాత్మకంగా అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుల బ్దిదారులందరికి ఉచితంగా సన్న బియ్యం స్వామి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు ప్రయోజనం చేకూరనుంద అన్నారు, సన్న బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని, సన్నబియాల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు
కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,కోళ్ల రవిగౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి,బాషమియా, బంద కుమార్. తోటకూరి రమేష్, తహసీల్దార్ మెహ్సిన్ ముజబ, కావటి భాస్కర్, గొరిగె రవి, లోనే శ్రావణ్ కుమార్, నామాల బుచ్చయ్య, నీలం యువరాజ్, కుమార్, గట్టేశం, హుస్సేన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఎట్టకేలకు చిత్రబారును ఓపెన్ చేసిన మున్సిపల్ అధికారులు

**-మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు**
**-న్యాయమే గెలిచింది.. మున్సిపల్ మాజీ చైర్మన్ జిందం కళ చక్రపాణి**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్):**
బిఆర్ఎస్ పార్టీకి చెందిన సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ పదవీకాలం ముగిసిన రెండు రోజుల్లోనే జిందం కళ చక్రపాణి సంబంధించిన చిత్రబార్ కు ట్రేడ్ లైసెన్స్ కారణం చూపుతూ మున్సిపల్ అధికారులు మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బార్ కు సీల్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా వాదనలు వినకుండ మా యొక్క ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్లను పరిశీలించకుండ మా యొక్క చిత్రబార్ ను సీజ్ చేసి మమ్మల్ని ఆర్థికంగా రాజకీయంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు న్యాయ వ్యవస్థ పై పూర్తి నమ్మకం ఉండడంతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ద్వారా న్యాయ పోరాటం చేశామని మున్సిపల్ కమిషనర్ అధికారులను బాధ్యులుగా నిలబెట్టి చిత్ర బార్ ను ఓపెన్ చేయాల్సిందిగా లేకుంటే కోర్టు ధిక్కరణ కింద అధికారులపై చర్యలు తప్పవని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. దీనితో మున్సిపల్ అధికారులు చిత్రబార్ ను సీజ్ ఓపెన్ చేశారని అన్నారు.మమ్ములను అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిన న్యాయవ్యవస్థ పైన పూర్తి నమ్మకంతో హైకోర్టులో పోరాటం చేసి న్యాయం గెలుపొందడం వల్ల మాకు ప్రజాస్వామ్యం రాజ్యాంగం పట్ల మరింత నమ్మకం పెరిగిందని అన్నారు. దాదాపు రెండు నెలలు మా కష్ట కాలంలో ప్రత్యక్షంగా పరోక్షంగా మా పట్ల సానుకూలంగా స్పందిస్తూ సానుభూతి తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు ..

**సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి..**
**నారాయణపురంలో చౌక దుకాణంలో సన్న బియ్యం పంపిణీ... చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి**
**నూతనకల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న...ఎమ్మెల్యే రాగమయి**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 2 తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ : కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. బుధవారం తల్లాడలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించారు. సన్న బియ్యం రేషన్ కార్డుదారులకు అందే విషయంలో ఎలాంటి అక్రమాలు జరిగిన సహించేది లేదని హెచ్చరించారు. పేదలకు సన్నబియ్యంతో కడుపు నింపే ఆలోచన చేసి అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా తల్లాడ రైతు వేదికలో 23 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 23 లక్షలు చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్న వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని లబ్ధి పొందాలన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని చెప్పారు. రైతులకు రెండు లక్షల ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అనంతరం మండలంలోని వాళ్ళ కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్ర గౌడ్, తహసిల్దార్ సురేష్ కుమార్, సత్తుపల్లి ఏడిఏ శ్రీనివాసరెడ్డి, ఏవో ఎండి. తాజుద్దీన్, ఎస్సై బీ. కొండలరావు, ఆర్ ఐలు యం భాస్కర్, ఖాజా మొహినిద్దీన్, ఏఈఓ లు, తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, గుర్రం శ్రీను, తాళ్ల జోసెఫ్,కలకూడిమా సొసైటీ చైర్మన్ లు దిశాల నరసింహారావు,తూము వీరభద్రరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పొట్టేటి జనార్దన్ రెడ్డి, గొడుగునురి లచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కంచిపోగు వెంకటేశ్వర్లు, అనుమెలు బుద్ధిసాగర్,జిల్లా యువజన నాయకులు కటిక కిరణ్ కుమార్, అడపా అనిల్ చౌదరి, యూత్ మండల ఉపాధ్యక్షుడు వారాల అజయ్, గుజ్జుల పూడి చింటూ, ఎస్.కె జమాల్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డున్న ప్రతిఒక్కరికి సన్నబియ్యం.

**పేదోళ్ల అభివృద్ధి ధ్యేయంగా**
**కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది..**
**నియోజక వర్గంలో నేటికి వెయ్యికోట్ల రూపాయలతో అభివృద్ధి..**
**ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)**

రేషన్ కార్డున్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలోని రేషన్ దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఉగాది కానుకగా సన్నబియ్యం పథకాన్ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు అడపా అనిల్ ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా. కళ్యాణపు వెంకటయ్య. కిన్నెర శ్రీను.వంగూరి భూషణం. వీరబాబు. వంశీ పాల్గోన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పేదోళ్ళు సన్నబియ్యం తినాలనే ముఖ్య లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వంది అని ఆయ గుర్తుచేశారు. అంతే కాకుండా పేదలకు రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం ఇస్తామని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నో ఏళ్లుగా చెబుతూనే వచ్చాయని ఆయన అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు భాగంగా సన్న బియ్యం పేద ప్రజలకు అందే విధంగా కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి. మట్టా రాగమయి దయానంద్ కి గ్రామం తరపు న ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 02:**
హైదరాబాద్ శివారులోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవడంతో పాటు యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేసి, విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహేందర్, కడారి ఐలయ్య, పొదల లవకుమార్. అంబాల మహేందర్, యాదగిరి, నరేష్, వీరస్వామి, నర్సయ్య, ఎండి.ఖాజా, సలీం, దుస్స రాజు, పరుశరాములు, రాజ్కుమారా తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి తిరుకల్యాణం కి బియ్యం వితరణ.

**జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్( యు ఎస్ ఏ) వారి సహకారంతో భద్రాద్రి దేవస్థానం కి అందజేత.**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఎప్రిల్ 2/ అక్షరం న్యూస్ :**
ఏప్రిల్6 వ తేదీన దక్షిణ అయోధ్య భద్రాచలం లో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణమునకు విచ్చేసిన భక్తులకు అన్నదాన నిమిత్తం జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికాలోని ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ వారు 20 బస్తాలు బియ్యం(5 కింటాళ్ల )ని భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి శ్రీమతి యల్. రమాదేవి కి జేడీ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ కి, అమెరికా లో ఉన్నా కూడా భద్రాచలం దేవస్థానం కి బియ్యం అందించిన ఏ ఐ డి ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు, జేడీ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, భద్రాచలం పేరు ని నలు దిక్కు లా చాటుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు శ్రీమతి హన్సి, సునీత, కడాలి నాగరాజు, యూసుఫ్ మియా, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మ్యూజియం ఈనెల 6న ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / ఏప్రిల్ 2/ అక్షరం న్యూస్ :**

ఐటీడీఏ ప్రాంగణంలో సర్వసుందరంగా అలంకరించిన ట్రైబల్ మ్యూజియం ఈనెల 6న ప్రారంభిస్తున్నందున సంబంధిత ఐటిడిఏ యూనిట్ అధికారులు అందరూ అందుబాటులో ఉండి ప్రారంభత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం రాత్రి ట్రైబల్ మ్యూజియంలోని కార్యాలయంలో యూనిట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజన సాంస్కృతిక సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు అంతరించి పోకుండా వాటి పరిరక్షణకు ప్రత్యేకంగా ఈ మ్యూజియంను చూపరులకు ప్రతిబింబించేలా అన్ని హంగులతో ముస్తాబు చేశామని అన్నారు.ఇంకా ఏమైనా మ్యూజియమునకు సంబంధించిన పనులు మిగిలి ఉంటే పూర్తి చేసుకోవాలని, సంబంధిత యూనిట్ అధికారులు వారి శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలు సిద్ధంగా ఉంచుకోవాలని, ముఖ్యంగా జిసిసి, అగ్రికల్చర్ సంబంధించిన ఉత్పత్తులను ప్రారంభించే రోజున మ్యూజియంలో ఏర్పాటు చేసి వాటి యొక్క వివరాలు సందర్శకులకు అర్థమయ్యే రీతిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని తెగల కల్చర్కు సంబంధించిన కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలు, పాతకాలపు వస్తువుల సేకరణ, మ్యూజియమును ముస్తాబు చేయడానికి ఐటీడీఏ యూనిట్ అధికారులు మరియు సిబ్బంది కృషి ఉందని వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు, ఎస్ఓ ఉదయభాస్కర్, ఎఫ్ డిఓ ఉదయ్ కుమార్, ఏసి ఎం రమణయ్య, ఏటిడిఓ అశోక్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, పివిటిజి అధికారి నరేష్, ఏపీవో పవర్ వేణు, డిఎం జిసిసి సమ్మయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్షించిన దేవాదాయశాఖ కమిషనర్

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఎప్రిల్ 2/ అక్షరం న్యూస్ :**
శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు విజయవంతం అవ్వడానికి సంబంధిత శాఖల అధికారుల తరపున జరుగుతున్న ఏర్పాట్లపై శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం అనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణమహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్ లిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేయు భక్తులకు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం తరపున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75శాతం ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండియన్ ప్రకారం అందిస్తామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో మరియు సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామపంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను, రిస్క్ బోట్స్ 15, గోదావరిలో ప్రమాద సూచికలను ఏర్పాట్లు చేసి ప్రజలు ఎవ్వరు గోదావరి లోపల వెళ్లకుండా ప్రత్యేక నిగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో ఆరు ఫైరింజన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా భద్రాచలం, పర్ణశాల, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలలో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు,05 అంబులెన్సులు. 30 మంది ఫీల్డ్ స్టాప్, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఐసీయూ 24 గంటలు పని చేసే అంబులెన్స్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 6, 7 తేదీలలో బార్ షాపులు మరియు బెల్టు షాపులు అన్నింటిని క్లోజ్ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెకోపోస్టులు ఏర్పాటు చేసి గట్టిగా పెడుతున్నామని అన్నారు. అధికారులు భక్తులు మాత్రమే స్వామి వారి కళ్యాణం వీక్షించే విధంగా చూడాలని, కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గాని ప్రాధాన్యత ఇవ్వకూడదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జేసి వేణుగోపాల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం పైన కేసు నమోదు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-02(అక్షరం న్యూస్)
ముస్తాబాద్ మండల కేంద్రం లో ప్రధాన రహదారి కి మండల కేంద్రం లోని శ్రీవాణి ప్రైవేట్ పాఠశాల ఒక వైపు పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించి రహదారి పై వచ్చి పోయే వాహనదారుల కు, అంతరాయం కలిగించిన శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం పైన, అట్టి కార్యక్రమ అర్గనైజ్ ర్ పైన కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ముస్తాబాద్ ఎస్ గణేష్ తెలిపారు. ఎవరయినా సరే నిబంధనలకు విరుద్ధంగా ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న

### మంత్రి పొంగులేటి దంపతులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)
ఖమ్మం : శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. మంత్రి దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు, ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వచన మండపంలో మంత్రి దంపతులకు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, స్వామివార్ల ఫొటోను అందజేశారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు

### అర్పించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)
శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు మిత్రు గౌడ్, అంజయ్య, ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నేషనల్ డిజైన్ సెంటర్

## స్థాపనకు కేంద్రం సహకరించాలి..

### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)
తద్వారా..మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాల పెంపునకు చేయూతనివ్వండి 377 నిబంధన కింద పార్లమెంట్ లో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఖమ్మం: తెలంగాణలో నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ డీసీ) స్థాపనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు. 377 నిబంధన కింద ఈ మేరకు బుధవారం లోక్ సభలో ప్రస్తావించారు.కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రిని ఖమ్మం ఎంపీ కోరిన అంశాలు ఇలా..తెలంగాణ ప్రభుత్వం నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు నేషనల్ డిజైన్ సెంటర్ నెలకొల్పాలని ప్రతిపాదిస్తోంది. సాంకేతిక పరంగా, హస్తకళలకు కేంద్రంగా తెలంగాణ అనువైన ప్రదేశం. ఎన్ డీసీ ద్వారా పరిశ్రమలు, స్టార్టప్‌లు కళాకారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మరియు పరిశోధన సేవలను అందించే అత్యాధునిక సదుపాయం లభిస్తుంది.ఉత్పత్తి నాణ్యత మరియు మార్కెట్‌ను చేరుకోవడంలో సహాయపడటం దీని లక్ష్యం. తెలంగాణ యొక్క బలమైన చేనేత, వస్త్ర మరియు హస్తకళా సంప్రదాయాలు, పెరుగుతున్న ఐటీ రంగాలతో కలిపి, ఆధునిక నైపుణ్యాలకు వారధిగా, సరైన గమ్యస్థానంగా ఉంటుంది.దీని ఏర్పాటుకు..అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలంగాణలో ఎన్‌డీ సీ ని ఏర్పాటు చేయడం వల్ల మేక్ ఇన్ ఇండియా, మరియు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో ఆర్థిక వృద్ధి, ఉపాధిని పెంపొందించడానికి దోహదం చేస్తాయి అని.. పేర్కొంటూ.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పరిశీలించి..సానుకూల నిర్ణయం ప్రకటించాల్సిందిగా కోరారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి



శేరిలింగంపల్లి ఏప్రిల్ 2 అక్షరం ప్రతినిధి
మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ ఎక్స్ రోడ్డు వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, గౌడ సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తున్నాను అని ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ, సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు.

సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. సమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %-%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.

ఒక సామాన్య వ్యక్తి శత్రుదుర్భేధ్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుత్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కానిస్టేబుల్‌కు పోలీసుల నివాళులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)
నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బండి క్రిష్ణా మరణ వార్త తెలుసుకున్న ఎస్సై సంతోష్, తోటి పోలీసు సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతిని స్వగ్రామైన వైరా మండలం రెబ్బవరంలో అంత్యక్రియలు నిర్వహించారు.

## ఇల్లందులో ఉచిత సన్న బియ్యం పంపిణీ

### కార్యక్రమాన్ని ప్రారంభించిన...

### టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)
ఇల్లందు నియోజకవర్గంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొని ప్రారంభించారు.ఇల్లందు: ఈ సందర్భంగా టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , ఎమ్మెల్యే కోరం కనకయ్య వారు మాట్లాడుతూ మన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోసం ప్రారంభించిన మంచి పథకం అని, భారతదేశం లో మన ప్రభుత్వం ఇస్తున్నట్లు ఏ ప్రభుత్వం ఇవ్వడం లేదు అని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యం అని, దీనిని ప్రతి పేదవారు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్వాయి పాపన్న 315వ వర్ధంతి



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 02(అక్షరం న్యూస్)
ఓదెల గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు నాగపురి రవి గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై దీకొండ రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే బహుజన రాజైనా సర్దార్ పాపన్న కొడితే గోల్కొండనే కొట్టాలి' అని 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని నిర్మించడం కోసం స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు అదేవిధంగా 1650-1709 వరకు ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు.1960 దశకం తర్వాత ప్రపంచవ్యాప్తంగా చరిత్ర నూతన పొంతలు తొక్కింది.ప్రత్యామ్నాయ చరిత్ర నిర్మాణంలో విస్మరణకు గురైన ప్రాంతాలు, వ్యక్తుల అస్తిత్వ చరిత్ర నిర్మాణం ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే 17వ శతాబ్దానికి చెందిన సర్వాయి పాపన్న గౌడ్ ప్రస్తావన మన ముందుకు వచ్చింది. ఆధిపత్య కులాల చరిత్రలో విస్మరణకు గురైన సర్వాయి పాపన్న గౌడ్ ప్రాసంగికత రోజురోజుకు ద్విగుణీకృతం అవుతున్న నేపథ్యంలో ఆయన చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అని అన్నారు ఈ నేపథ్యంలో

తొలి బహుజన రాజ్యం విజయం సాధించినవారి గురించే రాయబడిందే చరిత్ర అయ్యింది. క్షత్రియ రాజులు, అగ్రవర్ణ భూస్వామ్య కులాలవారు వారి ఎదుగుదలకు చేసే ఆక్రమణలు, దోపిడీలు, లూటీలను చరిత్ర గొప్ప పోరాటాలుగా, వారిని పోరాట యోధులుగా చిత్రీకరించింది. వారి ఆధిపత్యాన్ని ఎదిరించిన సర్వాయి పాపన్నను దోపిడీ దొంగగా చిత్రీకరించింది.అని 'దుర్గములు నిర్మించిన దుర్గములను సాధించి రాజ్యమును విస్తరించుకొన ప్రయత్నించినవాడు దొర గాక దొంగ యెట్లగును' అని ప్రశ్నించిన మల్లంపల్లి సోమశేఖర శర్మ కోణంలో పాపన్న చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. అని అన్నారు పాపన్న తన 59 సంవత్సరాల కాలంలో ఖిలాషాపురం, కొలనుపాక, భువనగిరి ప్రాంతాలను ఆధారం చేసుకొని గోల్కొండ కోటను ఆక్రమించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట వీరుడు. భూస్వామ్య, బానిసత్వ ప్రభుత్వాలను ప్రత్యామ్నాయ సమాంతర బహుజన రాజ్యాన్ని ఈ గడ్డ మీద ఏర్పాటు చేసిన వీరుడి చరిత్రను ఆధిపత్య కులాల చరిత్రకారులు మట్టిలో కప్పేశారు.

అదేవిధంగా విజేతలు మాత్రమే నిర్మించిన చరిత్రను పరాజితుల కోణం నుండి పునర్నిర్మాణం చేసుకోవాలి. అధిపత్య కులాలవారు బహుజనులను అణగదొక్కుతున్న17 వ శతాబ్దంలోనే పాపన్న సైన్యాన్ని తయారు చేసుకున్నడు. అతని నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ నేటి తరం నేర్చుకోవాలి. సబ్బండ వర్గాలను ఏకం చేసి 1675 సంవత్సరంలో మొదలైన పోరాటం సర్వాయిపేట, మొఘల్ అనుయాయులు, ఫౌజీదారుల నుంచి కొల్లగొట్టిన ధనంతో 12 ఎకరాల విస్తీర్ణంలో శత్రు దుర్భేధ్యమైన కోటను నిర్మించుకున్నాడు. సర్వాయిపేట కేంద్రంగా రాజ్య విస్తరణ మెదలుపెట్టి, 1698 తాడికొండ లో 50 ఎకరాల విస్తీర్ణంలో నాలుగు బురుజులతో బలమైన కోటను నిర్మించాడు. షాపురం కోటను 1700 సంవత్సరంలో మొదలుపెట్టి 1705 వరకు భువనగిరి, భైరాన్‌పల్లి, హుస్నాబాద్ ప్రాంతాలలో రక్షణ స్థావరాలను ఏర్పాటు చేసుకొని పాపన్న 25 సంవత్సరాల కాలం పాటు యుద్ధాలు, పోరాటాలలో మునిగి తేలాడు. అన్నారు

దక్కన్ నేలమీద చెరగని ముద్ర.. సర్వాయి పాపన్న మొఘల్ వైశ్రాయుల నిరంకుశ ఆధిపత్యాన్ని, బ్రాహ్మణవాద భావజాలానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలను కాపాడే బాధ్యతను స్వీకరించాడు. అని అన్నారు తన తల్లి పేరును ముందుంచుకుని సర్వాయి పాపన్నగా ప్రసిద్ధి చెందాడు. ఇలా చరిత్రలో తల్లి పేరును తన పేరు ముందు పెట్టుకున్నవారు శాతకర్ణి తర్వాత పాపన్న మాత్రమే. నాటి సమాజంలో గర్వించదగ్గ విషయమని అన్నారు పాతుకుపోయిన బలమైన ఫ్యూడల్ శక్తుల కోట గోడలను కూలగొట్టిన యోధుడు పాపన్న. శత్రువులకు చిక్కకుండా, కోటల నిర్మాణం ద్వారా తన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని విస్తరించడం కోసం అహర్నిశలు శ్రమించడం అసాధారణ అంశం.పాపన్న ఎంతకాలం పరిపాలన చేశాడనే అంశం కన్నా, ఒక సాధారణ వ్యక్తికి ఇంత ఎలా సాధ్యమైందనేది ముఖ్యం.దాదాపు మూడు దశాబ్దాల పాటు కాలానికి ఎదురీది దక్కన్ నేలమీద తనదైన చెరగని ముద్రవేసిన రాజు. ఫూలే, పెరియార్, అంబేద్కర్ స్ఫూర్తి నేడు తక్షణ అవసరం అని మాట్లాడుకుంటున్నం. కానీ, దాదాపు శతాబ్దాల కిందనే దీనిని గ్రహించిన పాపన్న స్ఫూర్తిదాయక పోరాటం ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉంది. కులం, మతం, వర్గం, జాతి, అనే సమాజ విచ్ఛిన్నకర అంశాలను పక్కనపెట్టి బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. అని దామాషా ప్రకారం విద్య, ఉద్యోగం, ఆకలి, అంటరానితనం దోపిడీ లేని సమాజం కోసం నడుం బిగించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు మనం ఇచ్చే నివాళి. ఇదేనని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సంఘం అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మీ చిన్న స్వామి మార్క రవి ఖ్యాతం వెంకన్న తోపాటు గీత కార్మికులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**కోనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**

**లిలిటోకేన్ పద్ధతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి**

**ధాన్యం తరలింపు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే జరగాలి**

**24 గంటల ధాన్యం తరలింపు జరిగేలా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలి**

**లిలిధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -02 అక్షరం న్యూస్**

యాసంగి మార్కెటింగ్ సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. కోనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని నిర్వాహకులు గుర్తించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు అలాట్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాలని కలెక్టర్ సూచించారు. గత ఖరీఫ్ సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు . గత సీజన్ లో ధాన్యం రవాణా అంశంలో ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు వస్తే వాటిని పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి , సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడే ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు.జిల్లాలో వరి పంట కోతల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చే షెడ్యూల్ పకడ్బందీగా తయారు చేయాలని, కొనుగోలు లో ఎక్కడ ఒత్తిడి లేకుండా క్రమ పద్ధతిలో ధాన్యం తీసుకుని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గతం కంటే ఈసారి అధికంగా ధాన్యం దిగుబడి వస్తుందని, 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉందని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చిన 24 గంటలలో ధాన్యం తరలింపు జరిగేలా అవసరమైన వాహనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా వచ్చే అవకాశం ఉందనే అంచనా తో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టుల ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి మనకు సన్న రకం వడ్లు రాకుండా చూడాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు , మొదలగు వసతులు కల్పించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. లిస్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్పాలిన కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు ముందు వచ్చిన రైతులకు ముందుగానే కాంటా పెట్టాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఎక్కడ కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని అన్నారు. ప్రభుత్వం నుంచి రైస్ మిల్లులకు ఎటువంటి పెండింగ్ అంశాలు లేకుండా సాధించే దిశగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో ఎక్కడా కోతలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల లోగా డబ్బులు పడాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాలిందిని , డి.సి.ఓ. శ్రీ మాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 51మంది కానిస్టేబుల్‌లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి..

**పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం**

**పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది: పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ కిషోర్ఝా మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరిండెంట్ లు సందీప్ ,మనోజ్ కుమార్ ,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.


## శేరిలింగంపల్లి డిసి వి.ప్రశాంతి కి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ హమీద్ పటేల్.

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 2 అక్షరం ప్రతినిధి**




శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం నందు, నూతన డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన వి.ప్రశాంతి కి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ మర్యాదపూర్వకంగా కలసి, మొక్కను బహుకరించి, అభినందనలు తెలియజేశారు.

## గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ తల్లాడ 2 (అక్షరంన్యూస్)**

కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె గోపిశెట్టి సుస్మిత గ్రూప్1 ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా బుధవారం సుస్మితాను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం అభినందనీయమని, ఉద్యోగం ద్వారా పేద ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, దీవెల కృష్ణయ్య, రాయల రాము, మూకర ప్రసాద్, అడపా అనిల్ చౌదరి, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, గోపి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది...

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్.**

**.రేషన్ షాపులో సన్న బియ్యం ను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ...**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ తల్లాడ 2 (అక్షరంన్యూస్)**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేపల్లి 1 రేషన్ షాప్ లో బుధవారం నాడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు పథకాలను విజయవంతంగా నిర్వహిస్తూ, మేనిఫెస్టోలో లేని రాజీవ్ యువ వికాస పథకం, సన్న బియ్యం పంపిణీ పథకాలను ప్రారంభించటం జరిగిందని, అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3.86 కోట్ల మందికి సన్న బియ్యం మంజూరు చేయడం దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సన్న బియ్యం పథకము వలన బ్లాక్ మార్కెట్లో సైతం బియ్యం రేటు తగ్గిపోయిందని, ప్రభుత్వం ఇచ్చే ఈ సన్న బియ్యం లో పోషక విలువలు పుష్కలంగా ఉన్నాయని, దీనివలన రక్తహీనత సమస్య, క్యాల్షియం లోపం,తో ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని, చిన్నపిల్లలకు కూడా పౌష్టికాహారం లాగా ఉపయోగపడుతుందని, ఉచితంగా ఇచ్చే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయి, మాజీ ఉపసర్పంచ్ ధరావతు లాలు, రేషన్ షాప్ డీలర్ల జిల్లా కార్యదర్శి బానోతు నరసింహ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మేకపోతుల మహేష్, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎస్ కే రబ్బానీ పాషా శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ వల్లం కొండ రాములు, చిర్రా అచ్చయ్య భానోత్ రామచంద్రు, పిట్టల ఉపేందర్, బొమ్మగాని నాగేంద్రబాబు, గుండ్ల వెంకన్న మంద రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్సియు లోని 400ఎకరాల భూముల వేలాన్ని ఆపాలి .. సిపిఎం

**సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో ...**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ తల్లాడ 2 (అక్షరంన్యూస్)**

సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలని సిపిఎం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం నిర్ణయాలని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులను పోలీసులు దౌర్జన్య అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ భూములు అమ్ముకోవడంతో ఆదాయం సమకూర్చుకోవాలని ప్రభుత్వ ఆలోచన సరైనది కాదని ప్రకృతిని కాపాడాల్సిన ప్రభుత్వాలే ప్రకృతిని నాశనం చేస్తున్నారని దీంతో అడవుల్లో ప్రకృతిని భూమిలో నివసిస్తున్న జంతువులని రోడ్లపైకి వచ్చేలా చేస్తున్నారని చెట్లను పెంచాల్సిన ప్రభుత్వమే చెట్లని కూల్చి ఆ భూమిని ప్రభుత్వ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కార్పొరేట్ సంస్థలకు వ్యాపారానికి అంటగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడదని ఆయన ప్రశ్నించారు. ఇంతే కాకుండా దీనిపై పోరాడుతున్న విద్యార్థులకు రక్షణ లేకపోగా వారిపై తప్పుడు కేసులు బనాయించి వారి జీవితాలను అగ్ని గోచరంగా చేస్తున్న ప్రభుత్వాన్ని వారిని నిర్లక్ష్య వ్యవహారాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని దీనిపై వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి హెచ్ సి యు భూములను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మండల కమిటీ సభ్యులు నల్లమోతు మోహన్ రావు చల్లా నాగేశ్వరావు సత్తెనపల్లి నరేష్ షేక్ మస్తాన్ రాజు బోయిన సైదులు బస్వీరెడ్డి రాములు రాజయ్య పాల్గొన్నారు.

## బీసీల పోరు గర్జనలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

లిదేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించిన బీసీల పోరు గర్జన లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రివర్యులు పోన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బీసీ సంఘం నాయకులతో కలిసి రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాకూర్ గారు పాల్గొన్నారు. బీసీ విధానానికి అనుకూలంగా నినాదాలు చేశారు. బీసీలకు న్యాయం చేయాలని మక్కాన్సింగ్ డిమాండ్ చేశారు.

## ఉద్యోగం సాధించిన సందర్భంగా మొక్కను నాటించిన మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ తల్లాడ 2 (అక్షరంన్యూస్)**

తల్లాడకు చెందిన గోపిశెట్టి సుస్మితకు గ్రూపు 1 ఉద్యోగం రావడం పట్ల తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి మొక్కను నాటించారు. బుధవారం తల్లాడలో ఆమె స్వగృహంలో శాలువాలతో సన్మానించి, ఆమె చేతుల మీదగా మొక్కలు నాటారు. అనంతరం ఆమెకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరావు కె.వి, ఎర్రి నరసింహారావు, పాస్టర్ అజయ్ బాబు తదితరులు ఉన్నారు.

## రేషన్ బియ్యం పంచాయితీ మోదీ ఫోటోపై రగడ



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 02 అక్షరం న్యూస్**

పట్టణంలోని సుభాష్ నగర్‌లో జరిగిన ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమంలో గందరగోళం నెలకొంది కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద రేషన్ కార్డుదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుండగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత కార్యక్రమంగా నిర్వహించింది ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి బియ్యం పంపిణీ చేశారు అయితే ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటం లేకపోవడంతో బీజేపీ బీజేవైఎం నాయకులు ఉప్పు కిరణ్ కావేటీ రాజగోపాల్ పెంజర్ల రాకేష్ గుడ్ల సతీష్ సొల్లూరి మణికంఠ పిట్ట వినయ్ మదుకర్ ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లారు రేషన్ దుకాణాల వద్ద ప్రధాని మోడీ ఫోటో పెట్టక పోవడంపట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు పథకం కేంద్ర ప్రభుత్వానిది అయినప్పుడు మోదీ చిత్రపటం ఎందుకు లేదని ఎమ్మెల్యే విజయ రమణారావును ప్రశ్నించారు ఎమ్మెల్యే విజయ రమణారావు బదులిస్తూ కేవలం రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్లు అదనంగా ఖర్చు పెట్టి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు సన్నబియ్యానికి కేంద్రానికి సంబంధం లేదని నచ్చజెప్పారు ప్రధాని మోదీపై తనకు అభిమానం ఉన్నప్పటికీ తెలంగాణకు కేంద్రం నిధుల విషయంలో వివక్ష చూపుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు రాష్ట్రానికి చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ఎంపీలను ఈ విషయంలో ప్రశ్నించాలని బీజేపీ నాయకులకు హితబోధ చేశారు తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చింది ఇస్తుందో సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని బీజేపీ నాయకులకు సూచించారు.

# పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం సరఫరా**

**సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ – 02 అక్షరం న్యూస్**

పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు.కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 413 చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల సన్న రకం బియ్యం రేషన్ షాప్ లో వద్ద అందుబాటులో ఉంచామని, పేదలకు అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో అధిక సంఖ్యలో సన్న రకం ధాన్యం పండటంతో మన జిల్లా అవసరాలు తీరడంతో పాటు ఆసిఫాబాద్ జిల్లాకు కూడా ఎగుమతి చేశామని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్య మంత్రి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం జరుగుతుందని, అవసరమైన పరిస్థితులు ఉంటే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 59 కోట్ల 62 లక్షల రూపాయలను రైతు ఖాతాలలో బోనస్ క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సందేలా కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 02 అక్షరం న్యూస్:**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐఎన్టియుసి ఆర్జి–3 బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్ నానమ్మ సందెల కనకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం వారి నివాసం రామగిరి మండలం బేగంపేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ మంథని డివిజన్ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, కొరకప్పుల తులసిరామ్ గౌడ్, మాదాసి శ్రీనివాస్, తీగల రాయమల్లు, మోహన్,సందేలా పోచమల్లు, కాసార్ల స్వామి, చింతం మహేందర్, సందెల కృష్ణమూర్తి, సందెల శ్రీనివాస్, సందెల రమేష్, రామినేని తిరుపతి, రామినేని రవి, శ్రీధర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు.. శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్ష



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ బుధవారం గోదావరిఖని లోని శ్రీ కోదండ రామాలయాన్ని సందర్శించి భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఆలయంలో వెలసిన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక అభిషేకం మరియు పూజ కార్యక్రమాలను నిర్వహించి భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం, రామాలయంలో ప్రతీ ఏటా వైభవంగా నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ఆలయ అధికారులతో పాటు భక్తులతో చర్చించి, ఏర్పాట్లను పర్యవేక్షించి, కల్యాణోత్సవం మరింత భక్తిశ్రద్ధలతో జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కల్యాణం భక్తులకు విశేషమైన మాంగల్య మహోత్సవం అని, ఇందులో ప్రతి భక్తుడు పాల్గొని దేవతా కృపను పొందాలని ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్నిస్థాయిల్లో సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కామాక్షి దేవి కళ్యాణ మహోత్సవాన్ని హాజరైన ఎమ్మెల్యే సతీమణి

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఏప్రిల్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ భక్తి శ్రద్ధలతో శ్రీ కామాక్షి దేవి (శ్రీ మహమ్మాయిదేవి) ఏకామ్రేశ్వరాస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కావాల్సిన అన్ని వసతులను అందుబాటులోకి తెచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. శ్రీ కామాక్షి దేవి కళ్యాణ మహోత్సవం భక్తులందరికీ ఒక పవిత్రమైన వేడుకగా నిలుస్తుందని, ఈ మహోత్సవంలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందదాయకమని వారు తెలిపారు. కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు, నిర్వాహకులు చేపట్టిన చర్యలను వారు ప్రశంసించారు. భక్తులకు తగిన వసతులు కల్పించేందుకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని వారు పేర్కొన్నారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మారుమోగింది. వేలాది మంది భక్తులు హాజరై దివ్యమైన క్షణాలను అనుభవించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు మనాలి ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. రథయాత్రలో ఆమె పాల్గొన్నారు.

# పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ పాషా




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 2 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా రంజాన్ పండుగ పురస్కరించుకొని పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ధాత్రి గౌడ్, కటకం రాము, జహీర్ పాల్గొన్నారు.

# మా భూములకు పట్టాలు ఇప్పించండి

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరిన ఫుల్ మద్ది గ్రామ రైతులు**

**వికారాబాద్ ఏప్రిల్ 02(అక్షరం న్యూస్)**



ఎన్నో సంవత్సరాలనుండి సాగు చేసుకుంటూ, జీవనం సాగిస్తున్న భూమికి పట్టాలు ఇప్పించాలని ఫుల్ మద్ది రైతులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు. హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మంగళవారం వికారాబాద్ మండల ఫుల్ మద్ది గ్రామ రైతులు కలిసి భూ సమస్యలు పరిష్కరించాలని విన్నతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... ఎన్నో ఏండ్లుగా రైతులు సాగు చేసుకుంటున్న భూమిలో ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన ఆ మంత్రి వర్గంలో ఉన్న అటవీ శాఖ మంత్రిని కలిసి తమ బాధను విన్నవిస్తే అప్పటి వరకే అధికారుల నుంచి రైతులకు ఒత్తిడి తగ్గుతుందన్నారు.1985 కు ముందు ఈ భూమి ప్రభుత్వ భూమిగా ఉండేదని,కానీ 1985 తరువాత ఫారెస్ట్ భూమి అంటూ ఫారెస్ట్ అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని ాలియజేశారు.ఈ సాగు చేస్తున్న భూమి 200 ఎకరాలు ఉందని,దానిలో సాగు చేస్తుంది బిసి,ఎస్సి వర్గాలకు చెందిన దాదాపు 100 మంది రైతులు ఉన్నారని చెప్పారు.కొందరు రైతులకు పట్టాలు కూడా ఉన్నాయని,కొందరికి గతంలో భూమికి శిస్తు కట్టిన రశీదులు ఉన్నాయని వివరించారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు విన్నవించారు.స్పీకర్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.స్పీకర్ ను కలిసిన వారిలో రైతులు శ్యామ్, సుదర్శన్, అంజయ్య, లక్ష్మణ్, దానయ్య, బిచ్చయ్య, నర్సింహులు, భుజంగం తదితరులు ఉన్నారు.

# ఏప్రిల్ నెల 30 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మరోఛాన్స్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఎల్ ఆర్ ఎస్ పథక%శీ% గడువు ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ చెల్లించాల్సిన ఛార్జీలపై 25 శాతం రాయితీ కూడా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),కమీషనర్ ( ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ కోరారు.: ఏప్రిల్ 30 లోగా ఈ ఆర్థిక సంవత్సరం అనగా2025–26 ఆస్తి పన్ను చెల్లించేవారికి ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద 5 శాతం రాయితీ వర్తిస్తుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రామగుండం పురపాలక సంస్థలో రాజు యువ వికాసం పథకం దరఖాస్తులు కోసం ప్రత్యేక కౌంటర్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తులు స్వీకరించడానికి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం మెప్మా విభాగంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు ప్రత్యేకాధికారి %డ% జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) %డ% అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవడానికై ఎస్ సి , ఎస్ టి , బి సి , మైనారిటీ , ఇ బి సి ( ఇ డబ్లు ఎస్ ) కార్పొరేషన్ ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రవేశపెట్టిన ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 14 వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఆన్ లైన్ లో ఓ బి ఎం ఎం ఎస్ వెబ్ సైట్ ( %ష్ట్రజూం:ఞ/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీఙ.అఅ%) లో ధరఖాస్తు సమర్పించి హార్డు కాపీలను నగర పాలకకామాక్షి దేవి కళ్యాణ మహోత్సవాన్ని హాజరైన ఎమ్మెల్యే సతీమణి

1 సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో అందజేయాలని తెలిపారు. ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోలేని వారు నిర్ణీత ప్రోఫార్మా లో ధరఖాస్తు పూరించి ఆధార్ , రేషన్ కార్డు / తాజా ఆదాయ దృవీకరణ పత్రం , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల దృవీకరణ పత్రం , పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి నేరుగా అందించినా నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రవాణా వాహనాల యూనిట్ల కు ధరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ , వ్యవసాయ రంగ యూనిట్లకు ధరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం , వికలాంగులైతే సదరమ్ ద్రవీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సిఉంటుందని తెలిపారు. ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ధరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షికాదాయం రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. యాభయ్ వేల లోపు యూనిట్లకు వంద శాతం , లక్ష లోపు యూనిట్లకు 90 శాతం , రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనబై శాతం , నాలుగు లక్షల లోపు యూనిట్లకు డెబ్బది శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు . యూనిట్ వ్యయంలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణం గా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ధరఖాస్తు చేసుకొని ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నాణ్యమైన భోజనాన్ని కస్టమర్లకు అందించాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ – 02 అక్షరం న్యూస్**



క్యాంటీన్ కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈశ్వర ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ యూనిట్ల స్థాపనకు సహకారం అందిస్తుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్లో క్యాంటిన్ నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లో క్యాంటీన్ కి వచ్చే ప్రభుత్వ అధికారులు సిబ్బంది, ఇతర కస్టమర్లకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. క్యాంటీన్ నిర్వహణలో రుచికరమైన భోజనం అందించడంతో పాటు క్వాలిటీ మైంటైన్ చేయడం, పరిసరాలలో శుభ్రంగా ఉంచడం చాలా కీలకమని కలెక్టర్ తెలిపారు. మహిళలు వ్యాపార దృక్పథంతో క్యాంటీన్ నడుపుతూ మంచి లాభాల సంపాదించాలని, అదే సమయంలో నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ పడవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, ఏ. ఓ . శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డి ఆర్ యు సి సి మెంబర్ గా శ్రీనివాస్ నియామకం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీన్స్ శ్రీనివాసుకు తనకు ఇష్టమైన రైల్వే శాఖలో ఒక పదవి దక్కింది. రామగుండం రైల్వే శాఖపై ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ ప్రకటరులు ఇస్తున్న శ్రీనివాస్ ప్రజల సౌకర్యార్థం అనేక ఎక్స్ప్రెస్ రైలు ఆపడానికి పెద్దపల్లి ఎంపీ తో ప్రాతినిధ్యం వహించారు. ఆయన చేస్తున్న కృషికిగుర్తింపుగా సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ గా అనుమాస శ్రీనివాస్ జీన్స్ ని నిర్మించారు. ఈ యొక్క నియామకానికి సహకరించి పెద్దలు గౌరవనీయులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ మెంబర్.కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నీ అన్నారు.

# ఇల్లందు లో 'జై బాపు, జై భీమ్,

### జై సంవిదాన్' సదస్సు కార్యక్రమంలో

### పాల్గొన్న... టిజీ ఐడిసి చైర్మెన్ మువ్వా, విజయబాబు

### ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ సదస్సు కార్యక్రమంలో టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.ఈ సదస్సు లో ఎమ్మెల్యే కోరం కనకయ్య , టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా మాట్లాడుతూ రాజ్యాంగం వ్యవస్థలను కాపాడాల్సిన అవసరం మన మీద ఉన్నది, బిజెపి నాయకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ, రాజకీయాల కోసం, వారి స్వార్థ ప్రయోజనాల కోసం కాలరాస్తున్నారు అని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం మన పై ఉన్నది అని తెలియజేశారు.

# డాన్ బోస్కో పాఠశాలలోగ్రాడ్యుయేషన్ డే...

### ప్రవేశోత్సవం సంబరాలు..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /తల్లాడ 2 (అక్షరంన్యూస్)**

బుధవారం తల్లాడ మండల పరిధిలోని పినపాక- అంబేద్కర్ నగర్ శివారులోని ప్రఖ్యాతి గాంచిన "డాన్ బోస్కో పాఠశాలలో" 58 యు. కె. జి చిన్నారులకు మరియు 51 మంది 5 వ తరగతి విద్యార్థులకు ఘనంగా పట్టభద్ర పూరితమైన మరియు ప్రవేశోత్సవ వేడుకలు కన్నులకు విందుగా జరిగాయి. ఈ మధురమైన సందర్భంలో పైన పేర్కొన్న విద్యార్థులు పట్టభద్ర దుస్తులతో కూడిన నిలువు అంగీనీ, టోపీని మరియు సర్టిఫికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ మరియు రెక్టర్ ఫాదర్ . వై. ప్రదీప్ రెడ్డి, యాజమాన్య గురువులు మరియు బోధక ఉపాధ్యాయులైన ఫాదర్. జోసఫ్ , ఫాదర్ రవి సమక్షంలో సభా ముఖంగా స్వీకరించారు. అన్ని రకాల పరీక్షలలో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. అదేవిధంగా ఈ మధురమైన సందర్భంలో 10 వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ ప్రియతమ ఉపాధ్యాయులను సన్మానించి మరియు వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు కృతజ్ఞతా పూర్వకంగా యాజమన్యమునకు 20,000 రూపాయల ఖర్చుతో కూడిన 8 సిమెంట్ బెంచీలను అందచేసారు. అతిథుల సందేశాల అనంతరం సాంస్కృతిక నృత్యాలతో ఇతర విద్యార్థులు అలరించారు. ఈ మరుపురాని ఘట్టంలో తల్లి దండ్రులు, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు ఇతర శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పసందైన వీడ్కోలు విందులో పాల్గొని తీపి జ్ఞాపకాలతో రోజును ముగించారు.

### ఎర్రగడ్డ గ్రామంలో సన్న బియ్యం

# పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన...

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని మంగళవారం ఎర్రగడ్డ గ్రామంలో తిరుమలాయాపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ పాల్గొని ఆయన చేతుల మీదగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దలపల్లి మార్కెట్ డైరెక్టర్ నల్లమల ప్రతాప్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ వంగూరి మౌనిక,మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు గోవింద వినోద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి రాము ఆర్తి మల్ల లక్ష్మీనారాయణ బెల్లం జగన్మోహన్, బెల్లం విజయ గద్దల సుధాకర్ గోవింద రామయ్య గోవింద ఉప్పలయ్య గోవింద బిక్షం గుంతేటి వెంకటేశ్వర్లు రెంటాల రవి గుంతేటి గోపి రొండ్ల ఆంజనేయులు చెరుకుపల్లి మధు గోవింద శ్రీకాంత్ గంట కోటయ్య గోవింద ఉప్పలయ్య గోవిందా రామయ్య ఎర్రగడ్డ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ వర్సిటీ భూముల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తున్నాం ....

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న



భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్):గల్లీ నుంచి మొదలుకొని ఢిల్లీ దాకా ప్రతి ఒక్కరు సెంట్రల్ వర్సిటీ భూముల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు విద్యార్థులపై పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. బుధవారం దీనికి నిరసనగా పినపాక మండల పరిధిలో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో నిరసన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చటి భూముల పరిరక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న యుద్ధానికి మద్దతు పలుకుతున్నామన్నారు. 'విద్యార్థుల ముసుగులో ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నరని, వాళ్లు స్టూడెంట్స్‌కాదు పేమెంట్ బ్యాచ్' అని మంత్రులు వ్యాఖ్యానించటం సరైన పద్ధతి కాదన్నారు .ఇందిరాగాంధీ హయాంలో 2,253 ఎకరాల కేటాయింపు అనేది నామమాత్రమేనని తేలిపోతున్నదని, దీంతో ఉమ్మడి పాలకులు అవసరం వచ్చినప్పుడల్లా హెచ్‌సీయూ భూములకు ఎసరు పెట్టారన్నారు. వివిధ సంస్థలకు ఆ భూములను కేటాయిస్తూ వర్సిటీ విస్తీర్ణాన్ని కుదిస్తూ వచ్చారన్నారు. చంద్రబాబు హయాంలో ఐఎంజీ భారత్ కంపెనీకి 400 ఎకరాలు కేటాయించడం భూ పంపకానికి పరాకాష్ట అని ఇప్పుడు ఇందిరమ్మ పాలన, ఇందిరమ్మ వారసులం అని చెప్పుకొనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏకంగా ఆ 400 ఎకరాలను అమ్మకానికి పెడుతూ వర్సిటీకి ద్రోహం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్ , మడివి రమేష్, కబ్బాకు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు జీవన విధానాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

**టెక్సస్:** తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ప్రతి నెల ఆఖరి ఆదివారం "నెల నెలా తెలుగు వెలుగు" కార్యక్రమం జరుగుతోంది. అందులోభాగంగా ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదిన సందర్భంగా – "రైతన్నా! మానవజాతి మనుగడకు మూలాధారం నీవేనన్నా" అనే అంశంపై కార్యక్రమం జరిగింది. ఈ 78వ అంతర్జాల అంతర్జాతీయ ఉగాది కవి సమ్మేళనంలో 30 మందికిపైగా పాల్గొన్న కవుల స్వీయ కవితా పఠనంతో ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రిటిష్ కాలం నాటి నుంచి నేటి వరకు వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులను సోదాహరణగా వివరించారు. అలాగే రైతులకు వ్యవసాయ సంబంధ విజ్ఞానాన్ని అందించేందుకు 'రైతునేస్తం' మాస పత్రిక, పశు ఆరోగ్యం, సంరక్షణ కోసం 'పశునేస్తం' మాసపత్రిక, సేంద్రీయ పద్ధతుల కోసం 'ప్రకృతి నేస్తం' మాసపత్రికలను, 'రైతునేస్తం యూట్యూబ్' చానెల్ ద్వారా సమగ్ర సమాచారం అందిస్తూ.. నిరంతరం రైతుసేవలో నిమగ్నమై ఉన్నామని తెలియజేశారు. రైతుకు ప్రాధ్యాన్యం ఇస్తూ తానా ప్రపంచ సాహిత్య వేదిక ఇంత పెద్ద ఎత్తున కవి సమ్మేళనం నిర్వహించడం ముదావహమన్నారు. ఈ కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులందరూ వ్రాసిన కవితలను పుస్తకరూపంలో తీసుకురావడం ఆనందంగా ఉందంటూ అందరి హర్షధ్వానాల మధ్య ఆ పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు.

తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు ముఖ్యఅతిథిగా పాల్గొని...కవి సమ్మేళనంలో పాల్గొన్న కవు లందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రైతు కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన తనకు వ్యవసాయంలోని కష్టాలు తెలుసునని, ప్రభుత్వాలు రైతులకు అన్ని విధాలా సహాయపడాలని.. 'రైతు క్షేమమే సమాజ క్షేమం' అని పేర్కొన్నారు.తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ ..వివిధ రకాల పంటల ఉత్పత్తులలో, ఎగుమతులలో భారతదేశం ముందువరుసలో ఉన్నా రైతు మాత్రం తరతరాలగా వెనుకబడిపోతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాకవి పోతన, కవి సార్వభౌమడు శ్రీనాథుడు లాంటి ప్రాచీన కవులు సైతం స్వయంగా వ్యసాయం చేసిన కవి కర్షకులని గుర్తు చేశారు. అలాగే గుర్రం జాషువా, ఇనగంటి పున్నయ్య చౌదరి, దువ్వూరి రామిరెడ్డి, తుమ్మల సీతారామమూర్తి లాంటి ఆధునిక కవులు రైతులపై వ్రాసిన కవితలను చదివి వారికి ఈ సందర్భంగా ఘన నివాళులర్పించారు. అలాగే రైతు నేపథ్యంలో వచ్చిన 'పేద రైతు', 'కత్తిపట్టిన రైతు', 'రైతు కుటుంబం', 'రైతు బిడ్డ', 'పాడి పంటలు', 'రోజులు మారాయి', 'తోడి కోడళ్ళు' లాంటి సినిమాలు, వాటిల్లోని పాటలు, అవి ఆనాటి సమాజంపై చూపిన ప్రభావం ఎంతో ఉందని గుర్తు చేశారు. ఈ రోజుల్లో అలాంటి సినిమాలు కరువయ్యాయని ఆయన తెలిపారు. మన విద్యా విధానంలో సమూలమైన మార్పులు రావాలని.. పసి ప్రాయం నుండే పిల్లలకు అవగాహన కల్పించడానికి రైతు జీవన విధానాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. చట్టాలు చేసే నాయకులు కనీసం నెలకు నాల్గురోజులు విధిగా రైతులను పంటపొలాల్లో కలసి వారి కష్టనష్టాలు తెలుసుకుంటే..పరిస్థితులు చాలా వరకు చక్కబడతాయని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కవి సమ్మేళనంలో వివిధ ప్రాంతాలనుండి 30 మందికి పైగా కవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు.. కవులు రైతు జీవితాన్ని బహు కోణాలలో కవితల రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులు..

దుగ్గినపల్లి ఎజ్రాశాస్త్రి, ప్రకాశం జిల్లాబీ మంత్రి కృష్ణమోహన్, మార్కాపురంబీ పాయల మురళీకృష్ణ, విజయనగరం జిల్లాబీ నన్నపనేని రవి, ప్రకాశం జిల్లాబీ డా. తలారి కన్న, వికారాబాద్ జిల్లాబీ చొక్కర తాతారావు, విశాఖపట్నంబీ రామ్ డొక్కా, ఆస్టిన్, అమెరికాబీ దొండపాటి నాగజ్యోతి శేఖర్, కోనసీమ జిల్లాబీ ర్యాలి ప్రసాద్, కాకినాడబీ సాలిపల్లి మంగామణి (శ్రీమణి), విశాఖపట్నంబీ సిరికి స్వామి నాయుడు, మన్యం జిల్లాబీ తన్నీరు శశికళ, నెల్లూరుబీ చేబ్రోలు శశిబాల, హైదరాబాద్‌బీ లలిత రామ్, ఆరెగాన్, అమెరికాబీ బాలసుధాకర్ మౌళి, విజయనగరంబీ గంటేడ గౌరునాయుడు, విజయనగరం జిల్లాబీ కోసూరి రవికుమార్, పల్నాడు జిల్లాబీ మార్ని జానకిరామ చౌదరి, కాకినాడబీ కె.ఎ. మునిసురేష్ పిళ్లె, శ్రీకాళహస్తిబీ డా. బీరం సుందరరావు, చీరాలబీ డా. వేంకట నక్త రాజు, డాలస్, అమెరికాబీ బండ్ల మాధవరావు,




విజయవాడబీ డా. కొండపల్లి నీహారిణి, హైదరాబాద్‌బీ నారదభట్ల అరుణ, హైదరాబాద్‌బీ పి. అమరజ్యోతి, అనకాపల్లిబీ యార్లగడ్డ రాఘవేంద్రరావు, హైదరాబాద్‌బీ చిటిప్రోలు సుబ్బారావు, హైదరాబాద్‌బీ డా. శ్రీరమ్య రావు, న్యూజెర్సీ, అమెరికా, డా. శ్రీదేవి శ్రీకాంత్, బోట్స్వానా, దక్షిణాఫ్రికాబీ డా. భాస్కర్ కొంపెల్ల, పెన్సిల్వేనియా, అమెరికాబీ ఆది మోపిదేవి, కాలిఫోర్నియా, అమెరికాబీ డా. కె.గీత, కాలిఫోర్నియా, అమెరికాబీ శ్రీ శ్రీధర్ రెడ్డి బిల్లా, కాలిఫోర్నియా, అమెరికా నుండి పాల్గొన్నారు. తానా ప్రపంచసాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు శ్రమైక జీవన విధానం, తీరు తెన్నులపై తరచూ చర్చ జరపవలసిన అవసరం ఎంతైనా ఉందని, మన అందరికీ ఆహారం పంచే రైతన్న జీవితం విషాధగాధగా మిగలడం ఎవ్వరికీ శ్రేయస్కరం కాదన్నారు.

# వక్ఫ్ ప్రాపర్టీల నుంచి 12,000 కోట్ల ఆదాయం రావాలి.. కానీ 163 కోట్లేనా?

**న్యూఢిల్లీ- (అక్షరంన్యూస్) ప్రతినిధి**

న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లు 2025(%ఔనట దీఅశ్రీశ్రీ%)ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు దీనిపై ప్రసంగించారు. వక్ఫ్ అంశాన్ని మతపరమైన కోణంలో కాకుండా, ప్రాపర్టీ కోణంలో చూస్తున్నట్లు వెల్లడించారు. రైల్వేలు, రక్షణ రంగం తర్వాత దేశంలో అత్యధిక భూములు ఉన్నది వక్ఫ్ బోర్డు వద్దే అని మంత్రి చెప్పారు. అతిపెద్ద సంఖ్యలో భూములు ఉన్నా.. గడిచిన 70 ఏళ్ల నుంచి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు ఆ భూముల నుంచి లబ్ధి అందకుండా చేశారని ఆయన ఆరోపించారు.

వక్ఫ్ ప్రాపర్టీలను సాధారణ, పేద, అణగారిన ముస్లింల సంక్షేమం, లబ్ధి కోసం ఎందుకు వాడలేదని ఆయన ప్రశ్నించారు. సాధారణ ముస్లింల సంక్షేమం కోసం వక్ఫ్ ప్రాపర్టీలను వాడాల్సిన సందర్భం వచ్చిందన్నారు. 2004 లెక్కల ప్రకారం. దేశంలో 4.9 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నాయన్నారు. వాటి నుంచి వస్తున్న ఆదాయం 163 కోట్లుగా పేర్కొన్నారు. అయితే 2013లో వచ్చిన సవరణ తర్వాత ఆ ప్రాపర్టీల ఆదాయం 3 కోట్లు పెరిగిందన్నారు. అంటే వక్ఫ్ ఆదాయం 166 కోట్లకు చేరిందన్నారు.

అంత భారీగా ఉన్న ప్రాపర్టీల నుంచి తక్కువ స్థాయిలో ఆదాయం వస్తోందని, ఆ ప్రాపర్టీల నుంచి కనీసం 12 వేల కోట్ల ఆదాయం రావాలని మంత్రి రిజిజు పేర్కొన్నారు. వక్ఫ్ ప్రాపర్టీలను పేద ముస్లింల కోసం వినియోగించాలన్నారు. వక్ఫ్ బిల్లును ఆ లక్ష్యం కోసం సిద్ధం చేసినట్లు మంత్రి చెప్పారు. ఎవరి ప్రాపర్టీని లాక్కోవడం లేదన్నారు. 2019లో పౌరసత్వ సవరణ బిల్లును తెచ్చినప్పుడు విపక్షాలు గగ్గోలు పెట్టాయని, కానీ ఒక్క ముస్లిం కూడా తమ హక్కుల్ని కోల్పోలేదన్నారు. ముస్లింలను తప్పుదోవ పట్టించిన విపక్షాలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.వక్ఫ్ బిల్లును ఇక నుంచి యునిఫైడ్ వక్ఫ్ మేనేజ్మెంట్ ఎంపవర్మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్మెంట్ బిల్లుగా పిలవనున్నట్లు మంత్రి రిజిజు తెలిపారు. దేశంలో ప్రస్తుతం 8.72 లక్షల వక్ఫ్ ప్రాపర్టీలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఆ ప్రాపర్టీలను సక్రమంగా వినియోగిస్తే ముస్లింలే కాదు, దేశ పరిస్థితే మారేదన్నారు. మరో ఏడాదిలో కొత్త వక్ఫ్ బిల్లుతో భారీ మార్పు రానున్నట్లు చెప్పారు. అందుకే పేద ముస్లింలు వక్ఫ్ బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని మంత్రి వెల్లడించారు.

లోక్‌సభ ముందుకు వివాదాస్పద వక్ఫ్ బిల్లు.. 8 గంటల పాటూ జరగనున్న చర్చవివాదాస్పద వక్ఫ్(సవరణ) బిల్లు (%ఔనట దీఅశ్రీశ్రీ%) లోక్‌సభ ముందుకు వచ్చింది. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు (%ఖఅతీవఅ =యఅఇబ%) సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభలో విపక్షాలు నిరసన తెలిపాయి. బిల్లును సభలో ప్రవేశపెట్టమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. కేంద్ర మంత్రిని కోరగా కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ అందుకు అభ్యంతరం వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనల మధ్యే ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీని (%ఔనట ూఎవఅుఎవత్ దీఅశ్రీశ్రీ%)పై రిజుజు చర్చ చేపట్టారు. ఈ బిల్లుపై చర్చకు 8 గంటలు కేటాయించారు. చర్చ అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు. ఓటింగ్ అనంతరం లోక్‌సభలో ఆమోదం పొందిన తర్వాత ఈ బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.ఈ బిల్లును ఎట్టి పరిస్థితిల్లోనూ ఇదే సమావేశంలో ఆమోదించాలని అధికార పక్షం భావిస్తోంది. అయితే, రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లును సమైక్యంగా వ్యతిరేకించాలని ప్రతిపక్షాలు నిర్ణయించుకున్నాయి. ఈ బిల్లు లోక్‌సభలో గట్టెక్కాలంటే 272 ఓట్లు కావాల్సి ఉంది. ప్రస్తుతం సభలో బీజేపీకి సొంతంగా 240 మంది ఎంపీల బలం ఉంది. మిత్రపక్షాలైన తెలుగుదేశం పార్టీకి 16, జేడీయూకు 12 మంది సభ్యులున్నారు. ఈ రెండు పార్టీలే కాకుండా ఎల్జేపీకి ఐదుగురు, ఆర్ఎల్‌డీకి ఇద్దరు, శివసేన (షిండే)కు ఏడుగురు ఎంపీలు ఉన్నారు. మొత్తంగా బీజేపీకి సభలో 282 మంది ఎంపీల మద్దతు ఉంది. ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని ఆయా పార్టీలు ఇప్పటికే నిర్ణయించుకున్నాయి. దీంతో ఈ సభలో ఓట్లు తమకే అనుకూలంగా వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.ఇక ఈ బిల్లు రేపు రాజ్యసభ ముందుకు రానుంది. దీనిపై ఎగువ సభలో చర్చ ఉంటుంది. చర్చ అనంతరం అక్కడ కూడా ఓటింగ్ నిర్వహించనున్నారు. రాజ్యసభలో ఈ బిల్లు ఆమోదం పొందాలంటే 119 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది. అయితే, బీజేపీకి సొంతంగా 98 మంది ఎంపీల బలం ఉంది. మిత్రపక్షాలతో కలిపి 125 మంది సభ్యుల మద్దతు ఉంటుంది.దేశంలో మొదటిసారిగా వక్ఫ్ చట్టాన్ని 1954లో తీసుకొచ్చారు. అనంతరం దానికి మరిన్ని అధికారాలు కట్టబెడుతూ 1995లో చట్టాన్ని సవరించారు. 2013లో మరోసారి సవరించారు. ఇందులో పేర్కొన్న నిబంధనల ప్రకారం, ఏ కోర్టుల్లోనూ సవాల్ చేయలేని విధంగా, ఎవరి ఆస్తులనైనా స్వాధీనం చేసుకునే ప్రత్యేక అధికారాలు బోర్డులకు కల్పించారు. నేడు దేశంలో 30 వరకు వక్ఫ్ బోర్డులున్నాయి. తమిళనాడులోని వక్ఫ్ బోర్డు తాజాగా ఓ గ్రామం మొత్తం తమదేనంటూ ప్రకటించటం వివాదానికి దారి తీసింది.వక్ఫ్ బోర్డులకు



అపరిమిత అధికారాలకు చెక్ పెట్టేందుకు వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసే విధంగా కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. తాజా సవరణల ద్వారా వక్ఫ్ ఆస్తులపై కేంద్ర, రాష్ట్ర బోర్డులకు ఉన్న అధికారాలను కట్టడి చేయడం వల్ల వక్ఫ్ బోర్డుల నిర్వహణలో మరింత పారదర్శకత ఏర్పడుతుందని కేంద్రం భావిస్తున్నది. సెంట్రల్, స్టేట్ వక్ఫ్ బోర్డుల్లో తప్పనిసరిగా మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని బిల్లు పేర్కొన్నది. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- క్రమపద్ధతిలో ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి..
- చలివేంద్రాల సమర్థ నిర్వహణకు చర్యలు..
- ప్లాస్టిక్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)

ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్లాస్టిక్ నియంత్రణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మండలాల్లో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తర్వాత మండల స్థాయి కార్యాలయాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వాడ వద్దని కలెక్టర్ తెలిపారు. మండలంలో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా నాణ్యత తనిఖీ చేయాలని అన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో బస్ స్టాప్, ఆటో స్టాండ్ ల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో అధికారులు ఓపికతో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో పేదల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం..

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల..
- జగన్నాథపురంలో రేవంత్ రెడ్డి, మంత్రుల
- ఫ్లెక్సీకి పాలాభిషేకంలో పాల్గొన్న కొత్వాల..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద

ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.బుధవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని చౌకదుకాణంలో జరుగుతున్నా సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని కొత్వాల పరిశీలించారు. సన్న బియ్యం పొందిన మహిళా లబ్ధిదారులతో కొత్వాల మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ల ఫ్లెక్సీకి సన్న బియ్యం లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చే గొప్ప వరం అని కొత్వాల అన్నారు. ప్రజలందరూ సన్న బియ్యం పంపిణి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, భూక్యా గిరి ప్రసాద్ నాయక్, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, పిండి రామిరెడ్డి, తాళ్లూరి షణ్ముఖా చారి, అజ్మీరా రమేష్ నాయక్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ చంద్రు, ధర్మపురి ప్రసాద్, ధర్మసోత్ బిచ్చా, బోడా లచ్చు, బూరుగడ్డ ఖాదర్ బాబు, సోని, అరుణ, భద్రమ్మ, మాలోత్ చెవిలో, మాలోత్ విజయ, ధర్మసోత్ వీరి, భూక్యా మంగమ్మ, ఎస్ కె గౌరిమియా, జల్లారపు రాములమ్మ, ఎనిగండ్ల నిర్మల, తదితరులు పాల్గొన్నారు.




# గుండ్ర బ్రమ్మయ్య జాతర లో విషాదం

# యువకుని ప్రాణాలు తీసిన సిగిరేట్





- 48 గంటల్లో నిధుతులను పట్టుకున్న సంగెం ఎస్ ఐ
- అభినందించిన మామూనూరు ఏసీపీ. బి. తిరుపతి

వరంగల్ జిల్లా (క్రైమ్ )సంగెం మండలం /అక్షరం న్యూస్ :సంగెం మండలంలోని గవిచర్ల గ్రామంలో ప్రతి సంవత్సరం జరిగే అంతి జాతర. ఈ జాతర కు చుట్టుపక్కల గ్రామాల నుంచి చాలా మంది భక్తులు ధర్శించుకుంటారు. అదే క్రమంలో చిర్ర బన్నీ, వయస్సు 21సం, తండ్రి రాజు అతని స్నాహితునీతో కలిసి గవిచర్ల నుంచి రామచంద్రపురం వేళ్ళు దారిలో సిగిరేట్ తాగుతున్న క్రామంలో అక్కడే ఉన్న వేల్పుల సిద్దు వయస్సు 21సం వాసనా వస్తుంది అని బన్నీ హెచ్చరించారు. అ సమయంలో నువ్వు పక్కకు వేళ్ళు అని బన్నీ సిద్దు తో అనడం జరుగుతుంది. క్షనిక అవేశానికి గురైనా సిద్దు తన మామ ఐనా గుంజేటి సునీల్, వయస్సు 30సం పిలిపించడం జరుగుతుంది. అతని అనుచరులతో కలిసి సునీల్ ఆటో రొండు బైక్ లతో కలిసి గవిచర్ల గ్రామం లోని ఘటన వెళ్లడం జరుగుతుంది.అక్కడ ఉన్న బన్నీ అను యునకుని పై సునీల్ అనుచరులతో కలిసి విచక్షణ రహితంగా మెడ పై దొక్కలో ఛాతి పై కొట్టగానే కింద పడిపోయినా బన్నీ నీ కొమ్మలు పొత్తి కడుపులో తన్నుతాడు. అక్కడే ఉన్న బన్నీ అన్న, అతని స్నాహితులను అనుగబట్టి విచక్షణ రహితంగా కొట్టడం వాళ్ళ చనిపోయాడు అని మృతుని అన్న చిర్ర దాని ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరుగుతుంది.పార్వతగిరి మండలంలోని శ్రీ నగర్ క్రాస్ వద్దు ఉన్న మామిడి తోటలో ఉన్నట్టుగా తెలుసుకున్న సంగెం ఎస్ ఐ,ఎల్.నరేష్ సదరూ సర్కిల్ ఇన్స్పెక్టర్, బూర. రాజగోపాల్ ఆదేశా అనుసరం ఇన్స్పెక్టర్ ఎల్. నరేష్ బృందం మామిడి తోటకు వెళ్లి నిధితులు ఏ 1,గుంజేటి సునీల్,, ఏ 2,గుండేటి మహేందర్, వయస్సు30సం,ఏ 3,గుండేటి కొమ్మలు వయస్సు62సం,గుండేటి కార్తిక్ దొరకలేదు.ఏ 4,గుంజేటి రాజు,వయస్సు43సం,ఏ5,మెట్టుపెల్లి భరత్ వయస్సు27సం, ఏ 6,గుండేటి రాజకుమార్ వయస్సు24ఏ 7,మెట్టుపెల్లి చిన్న భరత్ వయస్సు23లతో పాటు ఒక్క ఆటో ఐదు సెల్ ఫోన్స్, స్కూటీ మరియు బైక్లను సంగెం ఎస్ ఐ తన టైం తో పట్టుకోని సీజ్ చేయడం జరుగుతుంది. ఈ మడ్డర్ ను 48గంట్లో చెందించిన సంగెం ఎస్ఐ,ఎల్. నరేష్ బృందాన్ని సి ఐ, రాజగోపాల్, ఏసీపీ, బి. తిరుపతి అభినదించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ బి. శంకర్, హొంగార్డులు ఈశ్వర్,కిషన్ ల తోపాటు సిబ్బంది పాలుగోన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (అక్షరంన్యూస్)

రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్ లైన్ లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని లేదా ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని అన్నారు. అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆధాయ ధృవీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని



కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సర్టిఫికెట్లు వెంటనే 3 రోజులలో జారీ చేసేలా తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.మండల జనాభా, గ్రామ జనాభా అనుగుణంగా కేటాయించిన లక్ష్యాల ప్రకారం యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. స్క్రూటినీ యూనిట్ లో స్పెషలిస్ట్ అధికారులను సైతం ఉంచుతామని అన్నారు. సెక్టార్ వారీగా అభ్యర్థులకు అవసరమైన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. డాక్యుమెంట్ కారణంగా ఎవరికి యూనిట్ ఆపడం జరగదని కలెక్టర్ తెలిపారు. బ్యాంక్ లింకేజీ రుణాలు కూడా తప్పనిసరిగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు అనవసరంగా తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన శిక్షణ అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రేషన్ షాపులో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు. రేషన్ డీలర్ల ఓనర్ షిప్ రీ-వెరిఫికేషన్ చేస్తామని, సరిగ్గా పని చేయని రేషన్ డీలర్లపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. లబ్దిదారులకు ఎవరైనా సన్న బియ్యం కాకుండా నాణ్యత లేని బియ్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎన్ విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఏప్రిల్ 14 వరకు యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ..
- మండల కార్యాలయాల్లో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు సహాయకుల ఏర్పాటు..
- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలి..
- రాజీవ్ యువ వికాసంపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2( అక్షరంన్యూస్)

యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి వివిధ కార్పొరేషన్ల క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని




కలెక్టర్ తెలిపారు. ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ను మంచి కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ తో ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సహకారం అందించాలని అన్నారు.గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ లపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం ((గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలు మాత్రమే యాక్సెప్ట్ చేయడం జరుగుతుందని, లబ్దిదారులకు అర్హత ఉంటే తహసిల్దార్ ఫాస్ట్ ట్రాక్ లో అవసరమైన సర్టిఫికెట్ జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్దిదారులకు అవసరమైన బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి ప్రాక్టికల్ గా నడిచే యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజావాణి తరువాత సమావేశం నిర్వహించి దరఖాస్తుల స్క్రూటిని, చేపట్టాల్సిన చర్యల పై చర్చించాలని అన్నారు.సెక్టార్ స్పెసిఫిక్ యూనిట్ లను సంబంధిత అధికారులు తప్పనిసరిగా సర్టిపై చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 14 తర్వాత రాజీవ్ యువ వికాసం క్రింద వచ్చిన దరఖాస్తులు, ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.మండల స్థాయిలో ధృవీకరించిన దరఖాస్తులలో కొంత శాతం జిల్లా స్థాయి అధికారులు మరొకసారి పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. జూన్ నెల నాటికి యూనిట్ల గ్రౌండింగ్ కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం సంబంధిత లబ్దిదారులు లేదా కుటుంబ సభ్యులు మాత్రమే దరఖాస్తు చేయాలని, ఇతరులు దరఖాస్తు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పబ్లిక్ తో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో ఓపిక ఉన్న అధికారులను పెట్టాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంక్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రలో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ వైరా 2 (అక్షరంన్యూస్)
జై భీమ్ జై బాబు జై సమ్మిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామదాసు నాయక్. వల్లపురం నుండి పాలడుగు గ్రామం వరకు పూర్తిగా రెండు గ్రామాల్లో అన్ని బజార్లు కాలనీలో కట్ల సంతోష్ తదితరులు పాదయాత్ర నిర్వహించారు.

# సింగరేణి మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్(సీ.ఎం ఓ) శ్రీ డాక్టర్: ఆర్.కిరణ్ రాజ్ కుమార్..

**స్వాగతం పలికిన ఐఎన్టీయూసీ నాయకులు త్యాగరాజు, ఎండి రజాక్.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఎప్రిల్ 2/ అక్షరం న్యూస్ –
సింగరేణి సంస్థ మెయిన్ హాస్పిటల్ నందు నూతనంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్(సీ.ఎం ఓ)గా నియమితులైన శ్రీ డాక్టర్: ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చలందించి స్వాగతం పలికిన ఐఎన్టీయూసీ నాయకులు సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, వక్తలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో వైద్యానికి ప్రాముఖ్యత ఎంతో ఇవ్వాలని, వైద్యానికి ప్రాముఖ్యత ఇస్తూ ముందుకు తీసుకువెళ్లే బాధ్యత యూనియన్ కు మరియు యాజమాన్యానికి ఉందని తెలియజేస్తూ, ఐ ఎన్టియుసి సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టియుసి యూనియన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా నాయకులు, జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్,చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రటరీ సెంట్రల్ మెంబర్స్, జీదుల రాజేశ్వరరావు, విప్లవ కుమార్, ఎం కొమురయ్య సెంట్రల్ సెక్రెటరీ అభిషేక్, బ్రాంచ్ సెక్రటరీ లలిత లక్ష్మి, మహేష్ కుమార్, సునీల్ కుమార్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ కలవల శ్రీనివాస్, పోశం శ్రీనివాస్,పరమేష్ యాదవ్, సీతారామరాజు, స్వప్న రెడ్డి, హేమా రెడ్డి, ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, సోమశేఖర్, సురేంద్రబాబు, జె శ్రీనివాస్,గోవర్ధన్,ఎండి రహీం,వసంత్ జానీ, కాగితం కృష్ణ,నాగరాజు, కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!! అభియాన్ పాదయాత్ర ..

- **ప్రభుత్వ చౌక దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన... వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**
- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /వైరా 2 (అక్షరంన్యూస్ )
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమకంగా చేపట్టిన సంక్షమ పథకాలలో ఇదొక పథకం అదే ప్రతి పేదవారు అకలితో అలమటించకుండా ఉండాలని పౌష్టికాహారం అందాలని సదుద్దేశంతో సన్న బియ్యాన్ని అందించాలని తెలిపారు . బుబుూ వైరా మండలం వల్లపురం గ్రామంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు గతంలోని ఇప్పుడు కూడా అందిస్తూ ఉన్నది కానీ ఈ పదివేల లో బిజెపి ప్రభుత్వం నిరంకుశ పాలనకు దారితీసి ఈ దేశాన్ని దివాలాస్థితికి తీసుకొచ్చిందని ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగకుండా వాళ్లతో పాటు ఉన్న కొంతమంది వ్యాపారవేత్తల కొరకు పనిచేస్తుందని ఈ సందర్భంగా గ్రామ గ్రామాన బిజెపి నిరంకుశ పాలనను వివరిస్తూ రాజ్యాంగంపై ఏ విధమైన విద్వాంసకాండ జరుగుతుందో ప్రజలకు వివరించాలని దాంట్లో భాగంగానే జై బాపు జై భీమ్ జై సం వేదాన్ కార్యక్రమాన్ని తీసుకొని దేశవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జాతీయ జెండాను చేత పట్టుకొని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ద్వారా ఈ కార్యక్రమాన్ని ముందుకు సాగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లపురం గ్రామం కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల సత్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, మొక్క శేఖర్ గౌడ్, కట్ల రంగారావు, పాలేటి నరసింహారావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పొట్టపల్లి శ్రీను, మచ్చ బుజ్జి, శ్రీరామనేని తిరుపతిరావు, యెన్నం కోటి రెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ధర్నా రాజశేఖర్, కట్ల సంతోష్, శీలం నాగిరెడ్డి, ఇటుకల మురళి, మన్నెం సత్యానందం, ఆది ఆనందరావు, షేక్ సైదా, తడికమళ్ళ నాగేశ్వరాలు, నర్వానేని అశోక్, వల్లపురం గ్రామ నాయకులు తుమ్మల సీతమ్మ మాజీ ఎంపీటీసీ, ఆదర్శ రైతు తుమ్మల రాణా ప్రతాప్, వేమూరి పుల్లారావు, వేమూరి కళ్యాణి, బుర్రి ఇరాయిలు, వేపూరి వెంకట్ సాయి, వేల్పుల రామారావు, చింతమళ్ళ సుమన్, తుమ్మల సుధీర్, వేల్పుల మురళి, మాధవరావు, వేల్పుల కిరణ్, గరిడేపల్లి కిషోర్, తోటకూర గోపి, షేక్ జాన్ పాషా గన్ను, ధరవత్ శంకర్ నాయక్ సత్తెనపల్లి నరసింహారావు, రత్నా రాజు, కట్ల సాయి, చార్లెస్, పాల్గొన్నారు...

# శభాష్ ఆర్ఎంపి మీ సేవలు అమోహం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 02(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని మోడల్ స్కూల్లో జరిగే పదవ తరగతి పరీక్ష సమయంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని హిందూ కు గది తలుపు తలకు తగలడంతో తలకు బలమైన గాయం అయింది వెంటనే సమాచారం అందుకొని అమ్మాయికి ప్రథమ చికిత్స అందించి మళ్లీ పరీక్ష రాయడం కోసం పంపించిన ఆర్ఎంపి వైద్యుడు ఇప్పనపల్లి వెంకటేష్ 10 నిమిషాల్లో పాఠశాలకు చేరుకొని విద్యార్థికి ప్రథమ చికిత్స చేశారు అనంతరం పరీక్ష హాల్లోకి క్షేమంగా పంపించారు గ్రామాలలో ఆర్ఎంపి సేవలు అమోహమని కరోనాకాలంలో ఆర్ఎంపి వైద్యులు ఇంటింటికి వెళ్లి ఎంతో మందికి వైద్యం అందించారని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు సమస్య ఉంటే వెంటనే వచ్చి ప్రథమ చికిత్స అందించి ఆరోగ్యంపై భరోసా కల్పిస్తున్నారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయి.

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ .**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఎప్రిల్ 2 / అక్షరం న్యూస్ – : క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. బుధవారం రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో ప్రారంభమైన భద్రాద్రి కొత్తగూడెం ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా యెర్రా కామేష్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు.గెలిచినా వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని, ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రతీ సంవత్సరం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ముందుగా టోర్నమెంట్ జెర్సీలను ఆవిష్కరించారు. మొదటి మ్యాచ్ మిఠాయి పొట్లం జట్టుకి, సురక్ష డైమాండ్స్ జట్ల మధ్య జరగగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మిఠాయి పొట్లం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 141 రన్స్ చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన సురక్ష డైమాండ్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 108 రన్స్ చేయాగ మిఠాయి పొట్లం జట్టు 33 రన్స్ తేడాతో గెలుపొందారు. ఈకార్యక్రమంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కాలేజ్ చైర్మన్ తాళ్లూరి హరిబాబు, రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షుడు యెర్రా సర్వేశ్, దేవర్ల రాజు, లింగేష్, రాజ రమేష్, కె.నగేష్ పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకముని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 02 (అక్షరం న్యూస్)
దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో పేదలకు సన్నం బియ్యం అందించే మహత్తర కార్యక్రమం నేటి నుంచి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపులలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాన్ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణం కేంద్రం స్థానిక నాయకులు ప్రారంభించారు. దీనిలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు వెదురుగట్టలోని రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా పేదల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చాలా గొప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని మరొక్కమారు రుజువైందనారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ఓల్లాల కృష్ణహరి, ముద్దం తిరుపతి గౌడ్,గుర్రం రాజేందర్ రెడ్డి,తొడేటి డేవిడ్, మారం శ్రీనివాస్,చిలుక సంజీవ్, మవురాపు రాములు, దుస కైలాషపతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కళ్యాణ్ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటూ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /తల్లాడ 2 (అక్షరంన్యూస్ )
కళ్యాణి లక్ష్మి చెక్కులు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా మంగాపురం గ్రామానికి చెందిన గాదె అపర్ణ కుప్పలా ఉమా జ్యోతి పరుచూరి ఉమాదేవి వారికి కళ్యాణి లక్ష్మి చెక్కులు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చింతా రాహుల్ ను ఘనంగా సన్మానించిన పిఆర్ టి యు టిజీ.. ఏన్కూర్ మండల శాఖ.



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ వైరా 2 (అక్షరంన్యూస్)
పిఆర్ టి యు టిజీ ఏన్కూర్ మండల అధ్యక్షుడు చింతా రాజు కుమారుడు గ్రూప్ వన్ లో 467.5 మార్కులతో డిఎస్ పి లేక ఆర్ డిఓ పోస్టుకు ఎంపిక అవుతున్న సందర్భంగా పి ఆర్ టి యు ఏన్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కురాకుల సైదయ్య , మండల అసోసియేట్ అధ్యక్షులు కడియాల కిరణ్. జిల్లా కౌన్సిలర్ లంక సురేష్, జిల్లా కార్యదర్శి జి. నరసింహారావు ,మండల ప్రధాన కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కిలోరేషన్ బియ్యం పై కేంద్ర సబ్సిడీ 40 రూపాయలు

- **కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న అందరి రేషన్ కార్డులు విడుదల చేయాలి**
- **బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



చొప్పదండి/కరీంనగర్,ఏప్రిల్ 02 (అక్షరం న్యూస్)
రేషన్ షాపుల ద్వారా పేదలకు సప్లై చేస్తున్న బియ్యం పై భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతి కిలోకు. 40 రూపాయలు సబ్సిడీ ఇస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి వివరించారు. బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులుచొప్పదండి మండలంలోని రాగంపేట, ఆర్ణకొండ, కొలిమికుంట, భూపాలపట్నం తదితర గ్రామాల్లోని ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ షాపులను సందర్శించి వినియోగదారులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా రాగంపేట లో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత కల్పించడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నదని ప్రతి కిలో బియ్యం పై కేంద్ర బిజెపి ప్రభుత్వం 40 రూపాయల సబ్సిడీని భరిస్తున్నదని దీంతో తెలంగాణలో ప్రతి ఏటా రేషన్ బియ్యం పై పదివేల రూపాయల కోట్ల రూపాయల సబ్సిడీని కేంద్రం భరిస్తున్నదని బీయ్యంలో 75% సబ్సిడీ ఇస్తున్న ప్రధాన మంత్రి ఫోటో లేకుండా పావలా మాత్రమే ఇస్తున్న ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు వేసుకోవడం విడ్డూరమన్నారు.బియ్యం సరఫరాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎవరి వాటా ఎంతేంతనో రేషన్ షాపులో రేషన్ బియ్యం తో పాటు వినియోగదారులకు ఇస్తున్న రశీదులో స్పష్టంగా పేర్కొన్నారని రాష్ట్ర ప్రభుత్వం కేవలం 8 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నదని ప్రజలు తమ ప్రభుత్వ రేషన్ షాపు రశీదులను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వక పోవటం దారుణమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేషన్ కార్డుల కోసం ఆందోళనలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా రేషన్ కార్డుల ఉసెత్తడం లేదన్నారు.




ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, గొల్ల గట్టయ్య, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్ ఏలేటి తిరుపతిరెడ్డి, సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య ,బైరాగోని కిట్టుగౌడ్ సింగసాని మేకల కనకయ్య, మధుసూదన్ రెడ్డి ,జక్కుల అంజయ్య , గుండె వెంకటేష్, ఐలయ్య ,వెంకటరమణ , ఉరడి విటల్ ,కైరి రామకృష్ణ , పులి రాజయ్య, అనిల్, గసిగంటి రవి, ముంజాల అశోక్, దుర్మట్ల గంగరాజు, మునిందర్, ఎలిగేటి రాము, అయితరవేని సంపత్, గుజ్జటి కనకయ్య, భువనగిరి పోచమల్లు, వెంకటి, సందేనవేని కొమురయ్య, దాడి సురేష్, మడిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ లిటిల్ ఫ్లవర్ ప్రైడ్ క్యాంపస్ నందు గ్రాడ్యుయేషన్ డే వేడుక ..






ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ వైరా 2 (అక్షరంన్యూస్ )

స్నాతకోత్సవం అనేది విద్యార్థుల పూర్వ ప్రాధమిక విద్యకు ఘనమైన గుర్తింపు. సీనియర్ కేజి విద్యార్థులు సాధించిన మైలురాళ్ళు మరియు అదే సమయంలో ప్రాధమిక విద్య యొక్క కొత్త ప్రపంచం వైపు వారిని నడిపించుటకు చేసే ప్రయత్నం. విద్యార్థులకు సర్టిఫికెట్లతో బహుమతులు ఇవ్వడం అనేది వారి యొక్క ఆత్మ గౌరవాన్ని పెంచుతుంది మరియు పాఠశాల సంస్కృతిని ముందుకు నడిపించే ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ డా. పి . భూమేష్ రావు , డైరెక్టర్ కు(రా. సుమన్ ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. పి . భూమేష్ రావు, డైరెక్టర్ కు(రా. సుమన్ వారు మాట్లాడుతూ కిండర్ గార్డెన్ సంవత్సరాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడానికి మరియు విద్యార్థులలో ఏకత్వ స్పూర్తిని తెలియజేయటంతో పాటుగా ఈ దశలో పిల్లలు ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంటారు. ఇలాంటి వేడుకలు వారి భవిష్యతు పై ప్రభావం చూపి మంచి గ్రాడ్యుయేట్లుగా తిర్చిదిద్దబడతారు అనటం లో ఎలాంటి సందేహం లేదు . ఇలాంటి సంస్కృతిని న్యూ లిటిల్ ఫ్లవర్ ముందుకు తిసుకేళ్తునందుకు గర్వకారణంగా ఉందని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. పి . భూమేష్ రావు , డైరెక్టర్ కు(రా. సుమన్, ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, ఎ.ఓ నరసింహారావు విద్యార్థులు, తలిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి

**ట్యాంక్ బాండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసి జనగామ జిల్లాకు పేరు పెట్టాలి**

**మాజీ కౌన్సిలర్ బలగం నాగరాజ్ గౌడ మరియు గౌడ సంఘం నాయకులు**





రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఏప్రిల్ 2 (అక్షరం న్యూస్): గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వారాయ్ పాపన్న గౌడ్ 315 వర్ధంతి ని అధికారికంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న బోనాల మాజీ కౌన్సిలర్ బోల్గమ్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ప్రభుత్వం నిర్వహించిన అధికారిక కార్యక్రమము లో గౌడ సంఘం నాయకులతో పాల్గొన్నామని అన్నారు. అదేవిందంగా నర్సింగ్ కాలేజ్ ముందు గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా గౌడ కుల బాంధవుల ఆధ్వర్యంలో ఆయన సేవలు గుర్తు చేసుకుంటూ ఘన నివాళులు అర్పిస్తూ పూలమాలలు వేశామని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను సాధిస్తూ గౌడ జాతి ఐక్యతను నిరూపిస్తూ మన అస్తిత్వాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గౌడ కుల కమ్యూనిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇది వరకే రాజన్న సిరిసిల్ల జిల్లా లో గౌడ సంఘం కోసం 5 ఎకరాల భూమి కేటాయించారని ఆ భూమి చెరువు శిఖం భూమి బఫర్ జోన్ లో ఉందనీ వర్షాకాలంలో ఈ భూమి పూర్తిగా నీటితో నిండిపోతుందని కావున గౌడ కులస్తుల ఆత్మ అభిమానం దెబ్బ తినకుండా బైపాస్ సమీపం లో భూమి కేటాయించాలని అదేవిధంగా అత్యాధునిక అంగులతో గౌడ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి ఇక్కడే నిరా కేఫ్ సెంటరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో గౌడ కుల జనాభా దామాషా ప్రకారం సమానమైన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోల్గం నాగరాజు గౌడ్, పులి లక్ష్మి పతి గౌడ్, బండి దేవదాస్, నేరళ్ళ శ్రీకాంత్ గౌడ్, బుర్ర నారాయణ గౌడ్, నర్సాగౌడ్, అంజయ్య గౌడ్, వంగ అనిల్ గౌడ్, బండారి శ్రీనివాస్ గౌడ్, కార్తీక్ గౌడ్ పర్శయ గౌడ్, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరు ..

- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది..
- జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే ..
- భూములు, అడవులు, పక్షులు, జంతువులు అందమైన ప్రకృతిని కాపాడాలి...
- 400 ఎకరాల భూమి విక్రయాన్ని విరమించుకోవాలి..
- విద్యార్థులపై లాటీ చార్జీ చేయడాన్ని ఖండిస్తున్నాం ..
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2/ వైరా (అక్షరంన్యూస్ అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, లాటీ చార్జీలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, యూనివర్సిటీల భూములు, అడవులు, పక్షులు అందమైన వృక్షాలు, ప్రకృతిని కాపాడాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమి విక్రయాన్ని విరమించుకోవాలని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలిసులు లాటీ చార్జీ చేయటాన్ని, విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన సిపిఐ(ఎం) పార్టీ, ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వైరా రింగ్ రోడ్డు సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ జీవ వైవిద్యం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, లెకపోతే ప్రజల మనుగడ ప్రమాదంలో పడుతుందని, విభిన్న రకాల వృక్షాలు, పక్షులు, జంతువులు, జలచరాలు, క్షీరదాలకు నిలయమై హైదరాబాదుకు ఊపిరితిత్తులు లాగా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అమ్మడాన్ని ప్రకృతి ప్రేమికులు, మేదావులు, ప్రజాస్వామ్య వాదులు వ్యతిరేకించాలని కోరారు. ప్రభుత్వం అమ్ముతున్న 400 ఎకరాల భూమిలో 734 రకాలకు చెందిన నాలుగు లక్షల వృక్షాలు, 223 రకాల జాతులకు చెందిన పక్షులు, నక్షత్ర తాబేళ్లు, జింకలు, దుప్పులు, నెమళ్ల జీవ వైవిద్యంతో నివసిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందిస్తున్న అడవులు ఉన్నాయని తెలిపారు. యునివర్సిటీ అబివృద్ధి కోసం ఉపయోగించాల్సిన భూములను ప్రభుత్వం తమ మనుగడ కోసం అమ్ముకోవడం తగదని హితవు పలికారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు అనుసరిస్తూ ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెంచిందని విమర్శించారు. విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించి మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడాన్ని, శాంతి యుతంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులపై పోలిసులు లాటీ చార్జీ చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థులు, నాయకుల మీద పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన విద్యార్థులు, సిపిఎం నాయకులను వెంటనే బెషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, నాయకులు తోట నాగేశ్వరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, రాచభంటి భత్తిరన్న, హరి వెంకటేశ్వరావు, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తమరావు, యనమద్ది రామకృష్ణ, తాళ్లూరి నాగేశ్వరరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మాడపాటి వెంకటి, కురుగుంట్ల శ్రీనివాసరావు, వెల్పుల మైఖేల్, నల్లమల కోటేశ్వరావు, పాసంగులపాటి చలపతిరావు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సేవలు అందిస్తున్న లతీఫ్ బాయ్...

**గర్భిణీ స్త్రీలకు ఉచితంగా 24 గంటలు ఆటో సర్వీస్..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో లతీఫ్ గర్భిణీ స్త్రీలకు గత 5. సంవత్సరములో నుండి ఉచిత సర్వీస్ చేస్తూ గరికపాడు జెడ్ పి ఎస్ ఎస్ 10వ తరగతి విద్యార్థి విద్యార్థినీలకు గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఫైనల్ పరీక్ష రాసే విద్యార్థినిలకు .ది.21.3.2025.నుండి. ఈరోజు .ది .2 .4.2025 వరకు .7. రోజులు గరికపాడు హైస్కూల్ నుండి వైరాలోని పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్లి పరీక్ష అనంతరం మరల వారి గ్రామాలకు తీసుకు వెళ్లడం జరిగినది . వేసవి కాలంలో గత ఏడు సంవత్సరముల నుండి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీరుస్తున్నారు సిరిపురం కేజీ జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ .10.వ.విద్యార్థులకు గత.4. సంవత్సరముల నుండి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్ పెన్నులు తోపాటు ఫస్ట్ క్లాస్ సెకండ్ క్లాస్ థర్డ్ క్లాస్ లో. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతి ఇవ్వడం జరుగుతున్నది అదేవిధంగా 250. మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత సర్వీస్ అందించడం జరిగింది దాచాపురం గరికపాడు లింగన్నపాలెం విప్పలమడక నారపనేనిపల్లి గౌండ్ల పాలెం పూసలపాడు పుణ్యపురం స్నానాల లక్ష్మీపురం ముసలమడుగు గండుగల పాడు స్టేజి పినపాక పాత పినపాక పరిసర గ్రామాల గర్భిణీ స్త్రీలు ఈ ఉచిత ఆటో సర్వీస్ ను వినియోగించుకోగలరు ఈ ఆటో సర్వీస్ .24 . అందుబాటులో ఉంటుంది . ఫోన్ నెంబర్ 9603747878.కి. ఫోన్ చేయగలరు ...మీ ...... లతీఫ్ బాయ్ సిరిపురం కేజీ గర్భిణీ స్త్రీలకు ఉచితంగా 24 గంటలు ఆటో సర్వీస్ చేయబడును. ఫోన్ నెంబర్ 9603747878.కి ఫోన్ చేయగలరు

# శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం పైన కేసు నమోదు




రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్ -02(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రం లో ప్రధాన రహదారి కి మండల కేంద్రం లోని శ్రీవాణి ప్రైవేట్ పాఠశాల ఒక వైపు పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించి రహదారి పై వచ్చి పోయే వాహనదారుల కు, అంతరాయం కలిగించిన శ్రీ వాణి పాఠశాల యాజమాన్యం పైన, అట్టి కార్యక్రమ అర్గనైజ్ ర్ పైన కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ముస్తాబాద్ ఎస్ గణేష్ తెలిపారు. ఎవరయినా సరే నిబంధనలకు విరుద్ధంగా ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# జీవదాన్ హైస్కూల్లో ఘనంగా కేజీ గ్రాడ్యు యేషన్ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో :మన్నే ప్రభాకర్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఏప్రిల్- 2/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మునిసిపల్ పరిధి లోని జీవదాన్ హైస్కూల్లో ప్రైమరీ విభాగం లో జీవదాన్ ఇన్ఫంటి అప్రైమరీ కేజీగ్రాడ్యు యేషన్ వేడుకలు బుధవారం ఘనంగా ని ర్వహించారు కిండర్ గార్డెన్ విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులు నల్లనికోటు టోపీ ధ రించి కేజీ పట్టాలను అందుకోవడానికి వేది క పైకి రాగానే విద్యార్థులు తల్లిదండ్రులుఉ పాధ్యాయులు చప్పట్లతో స్వాగతం పలికా రు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా ఆర్ డి ఓ మన్నే ప్రభాకర్ సీఎంఐ సోసైటీ అధ్య క్షులు పీయూస్ అలెక్స్ విశిష్ట అతిధి సీఎం ఐ కౌన్సిలర్ జైక్ సీఐ రవీందర్ నాయక్ ఎ స్సై మహేష్ పాఠశాల ప్రిన్సిపాల్ బాబు వై స్ ప్రిన్సిపాల్ జోబీష్ ఫాదర్ ఎల్లారెడ్డి మా ర్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రె డ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురు మ సాయిబాబా ఎల్లారెడ్డి నియోజకవర్గ క్రి స్టియన్ మైనారిటీ అధ్యక్షుడు సుజిత్ మా జీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి లు చిన్నారులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా అర్డీఓ మన్నే ప్రభాకర్ మాట్లా డుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చే రుకోవాలంటే క్రమశిక్షణ అంకితభావం ప ట్టుదల ముఖ్యమన్నారు.విద్యార్థులు ప్రద ర్శించిన శాస్త్రీయ పాశ్చాత్య నృత్యాలు ప్రేక్ష కులను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ నాయక్ ఎస్సై మహేష్ పాఠ శాల ప్రిన్సిపాల్ బాబు వైస్ ప్రిన్సిపాల్ జో బీష్ ఫాదర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కు రుమ సాయిబాబా ఎల్లారెడ్డి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడుసుజిత్ మా జీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఇంతి యాజ్ తదితరులు పాల్గొన్నారు

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /ఏప్రిల్-02(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గురుకు సత్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కులేని కుటుంబం గా మారింది. అలాంటి సమయంలో నేనున్నానంటూ ముందుకు వచ్చి మండలంలో , వాట్సాప్ గ్రూప్ ల ద్వారా ఆ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ముస్తాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు గ్రూపులో ఉన్న సభ్యులను విన్నవించుకోగా గ్రామంలో దాతల మేము సైతం అంటూ ముందుకు వచ్చి వారి సహకారంతో విరాళాలు రు.25000వేల రుపాయల ఆర్థిక సహాయన్ని సేకరించి మృతుని భార్య, కు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి చేతుల మీదుగా అందించి,ఆ పేద కుటుంబానికి దాతలు అండగా నిలిచారు.ఆర్థికంగా వెనుకబడిన ఆ కుటుంబానికి కొండంత అండగా ఉండి ఆర్థికంగా భరోసా కల్పించి దాతలు ద్వారా ఆర్థిక సాయం దాతల ద్వారా సేకరించినందుకు గజ్జెల రాజును పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజాన్ నరేష్, మిడిదొడ్డి భాను, శీల ప్రశాంత్, ఆగుల్ల రాజేశం, పిట్ల విట్టల్, తలారి నర్సింలు, ఎద్దండి మహేందర్, మద్దికుంట సత్తన్న, జాల బిక్షపతి, కంచం నర్సింలు, అనమేని రాములు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు..



# పేకాట స్థావరంపై పోలీసులు దాడి ..

## రూ.27,800 నగదు స్వాధీనం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ తల్లాడ 2 (అక్షరంన్యూస్)

తల్లాడ : పేకాట స్థావరం పై బుధవారం తల్లాడ పోలీసులు దాడి చేశారు. ఎస్సై కొండలరావు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం రెడ్డిగూడెం సమీపంలోని పాడుబడ్డ స్కూల్ బిల్డింగ్ లో పేకాట ఆడుతున్నట్లు సమాచారంతో దాడి చేసినట్లు తెలిపారు. ఇద్దరినీఅదుపులోకి తీసుకోగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పేకాట స్థావరం వద్ద రూ.27,800 స్వాధీనం చేసుకున్నామని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# స్టేషన్కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను తెలుసుకోనీ భరోసా కల్పించాలి మరియు సిపి అంబర్ కిషోర్





ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 02(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించిన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా . పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని . స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను ఎస్ఐ రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో ఉన్న మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, వారి కదలికలు, అజ్ఞాతం లో ఉన్న వారి వివరాలు, ఈ ప్రాంతం లో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.

# హెచ్‌సీయూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి...

### బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ /వైరా 2 (అక్షరంన్యూస్ )

ప్రభుత్వ ఆదాయం కోసం విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేయవద్దని, హెచ్‌సీయూ ప్రతిష్టను దెబ్బ తీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ప్రభుత్వ తీరుపై

వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్సీయూ భూములను అమ్మాలని అనుకోవడం దుర్మార్గమైన చర్యయని, భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. వర్సిటీ ప్రాంగణంలో జేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని, అడ్డువచ్చిన విద్యార్థులపై ఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై దారుణమన్నారు. వేలం వేయాలనే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# లింగాల జోగారెడ్డి మృతి కాంగ్రెస్ కు తీరని లోటు..



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 02: మండలంలోని నిడిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లింగాల జోగారెడ్డి మృతి కాంగ్రెస్కు తీరనిలోటని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. నిడిగొండలో బుధవారం జరిగిన జోగారెడ్డి దశదిన కర్మకు రాంబాబుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్పల్లి లింగాజీ, జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మేకల నరేందర్, లోనే శ్రావణ్ కుమార్, గాదె మహేందర్ రెడ్డి, కంసాని మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు మహ్మద్ అబ్బాస్ మియా. కొలిపాక మల్లేష్, షబ్బీర్ మియా, రాజారెడ్డి, పోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి భద్రాచలం వస్తున్న ముఖ్యమంత్రి ,కేంద్ర మంత్రులు...

### భద్రాచలం అభివృద్ధిపై స్పష్టమైన ప్రకటన చేయాలి

### సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 2 /అక్షరం న్యూస్ : పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు సమస్యపై కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని, ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంతో,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరామనవమికి భద్రాచలం విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మరియు కేంద్ర బిజెపి మంత్రులు భద్రాచలం పట్టణ సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. నిరాహార దీక్షను లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజె రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణితో ఉన్నదని, గత 10 ఏండ్ల క్రితం పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలం నియోజకవర్గం లోని 4 మండలాలను ఆంధ్రలో కలిపి తీవ్ర అన్యాయం చేసిందని, నేడు భద్రాచలం పట్టణాన్ని పోలవరంలో ముంచేందుకు పోలవరం ఎత్తు పెంచి నిర్మాణం చేసుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతులు ఇచ్చి, నిధులు కేటాయించడం దారుణమని అన్నారు. భద్రాచలం పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రీ సర్వే చేసి నిర్దిష్ట అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో కలిపిన 5 పంచాయతీలను తెలంగాణలో కలపడానికి కృషి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని,ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోనూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తోనూ చర్చించేందుకు సత్వరమే కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.రామాలయం అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, కరకట్ట ఇరువైపులా ఎత్తు పెంచి పొడిగించేందుకు ఇంజనీరింగ్ నిపుణులతో అంచనాలు వేసి కావలసిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సుభాష్ నగర్ కాలనీ వైపు కరకట్ట పొడిగింపు నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా భద్రాచలం పట్టణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం రాముని జపం చేస్తున్న బిజెపి ప్రభుత్వం దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. భద్రాచలం రామాలయాన్ని రామాయణం సర్క్యూట్ లో చేర్చాలని, భద్రాచలం కు రైల్వే లైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, యు జ్యోతి, ఎస్ డి ఫిరోజ్, జీవనజ్యోతి, చాట్ల శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, దనకొండ రాఘవయ్య, కుంజ శ్రీనివాస్, చుక్క మాధవరావు, శాఖ కార్యదర్శులు సీత, కాకా రమణ, పుణ్యవతి,

జి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత చిత్రరాజం..ఆదిత్య 369



అప్పట్లో ఆదిత్య-369 అద్భుత విజయం సాధించింది. అంతేకాదు మంచి సినిమాగా నిలిచింది.దర్శకుడు సింగీతం ఖాతాలో హిట్ పడింది. ఆయన ప్రతిభన్ మరోమరాఉ చాటింది. ఈ సినిమా గురించి ... ఇదేం నేపథ్యంఅని అప్పట్లో చాలామంది సందేహించారు. సినిమా విడుదలై, ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లడం చూసి ఆశ్చర్యపోయారు. దాదాపు 34 ఏళ్ల క్రితం తెరకెక్కిన ఈ సినిమా అధునాతన సాంకేతిక విలువలతో ఈ నెల 4న రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు నాటి విశేషాలు పంచుకున్నారు. హాలీవుడ్ మూవీ 'బ్యాక్ టు- ది ఫ్యూచర్' స్ఫూర్తితో 'ఆదిత్య 369' తీశానని అనడాన్ని తిప్పికొట్టారు. ది టైమ్ మిషన్' నవలను తాను కాలేజీ రోజుల్లోనే చదివానని, అందులోని ఆసక్తికర అంశాల గురించి స్నేహితులతో చర్చించేవాడిని. డైరెక్టర్ని అయిన తర్వాత ఆ కాన్సెప్టుతో సినిమా చేస్తే బాగుంటుందనిపించింది. ఓ సారి విమాన ప్రయాణం చేస్తుండగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో నా ఆలోచన చెప్పా. ఎంతో ఉత్సాహం చూపిన ఆయన 'ఐడియా బాగుంది. తప్పకుండా చేద్దాం' అని అన్నారు. ఇద్దరు ముగ్గురు ప్రముఖ నిర్మాతలకు ఆయనే ఈ కథ వినిపించారు. కానీ, వారికి సైన్స్ ఫిక్షన్ కాన్సెప్టు అర్థం కాలేదు. ఇదేదో ఫాంటసీ సినిమా అనుకున్నారు. కథపై నమ్మకం ఉన్న ఎస్పీబీ పట్టు వదలకుండా.. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్‌ను సంప్రదించారు. ఆయనకు బాగా నచ్చడంతో సినిమా పట్టాలెక్కింది. హీరో పాత్రకు ముందు నుంచీ బాలకృష్ణనే అనుకున్నాం. స్టోరీ విన్న వెంటనే ఆయన నటించేందుకు అంగీకరించారు. హీరోయిన్‌గా విజయశాంతి బాగుంటుందని కృష్ణప్రసాద్, బాలకృష్ణ అనుకున్నారు. డేట్స్ సర్దుబాటుకాకపోవడంతో ఆమె నటించలేకపోయారు. ఓ దర్శకుడు మోహిని గురించి చెప్పగా.. ఆడిషన్ చేసి కథానాయికగా ఆమెను ఎంపిక చేశాం. బాలీవుడ్ నటుడు టీనూఆనంద్‌ను ప్రొఫెసర్ పాత్రకు తీసుకున్నామని అన్నారు. టైటిల్ విషయంలో కృష్ణప్రసాద్ ఏమైనా అనుకుని ఉండొచ్చుగానీ నేను ముందు నుంచీ 'ఆదిత్య' పేరునే ఫిక్స్ అయ్యా. అలా 'ఆదిత్య 369' అయిందని సింగీతం వివరించారు.

# సద్దుమణిగిన వివాదం

### హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం ఎట్టకేలకు పరిష్కారం

హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో కాంప్లిమెంటరీ టికెట్ల విష యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య చెలరేగిన వివాదం ఎట్టకేలకు క్లియర్ అయింది. ఇరువర్గాల ప్రతినిధుల మధ్య భేటీలో సమస్య పరిష్కారమైంది. అసలేం జరిగిందంటే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీఏ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య చెలరేగిన టికెట్ల వివాదం ఎట్టకేలకు పరిష్కారమైంది. కాంప్లిమెంటరీ టికెట్ల విషయంలో హెచ్‌సీఏ బెదిరిస్తోందని. .ఇలా చేస్తే హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం స్పష్టం చేసింది. ఇదే అదనుగా ఎస్ఆర్‌హెచ్ జట్టును ఏపీ ప్రభుత్వం ఆహ్వానించింది. చిలికి చిలికి గాలివానలా మారిన ఈ వివాదానికి ఇప్పుడు శుభం కార్డు పడింది. ఇవాళ హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్, బీసీసీఐ ప్రతినిధులు భేటీ అయ్యారు. ముగ్గురి మధ్య జరిగి త్రై పాక్షిక ఒప్పందం మేరకు నడుచుకునేందుకు అటు ఎస్ఆర్‌హెచ్ ఇటు హెచ్‌సీఏ ప్రతినిధులు అంగీకరించారు. దాంతో ఇకపై ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లకు ఎలాంటి ఆటంకం ఉండదు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్ దేవరాజ్ నేతృత్వంలో చర్చలు జరగగా ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు కిరణ్, శరవణన్, రోహిత్‌లు ఒప్పందాన్ని ఖరారు చేశారు. ఈ త్రై పాక్షిక ఒప్పందం ప్రకారం స్టేడియంలోని అన్ని కేటగిరీల్లో 10 శాతం టికెట్లు ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609